VELTHURU TELUGU DAILY

వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : ఆదివారం 20.09.2026

సంపుటి : 09 సంచిక : 99, పెజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

సిరిసిల్ల విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

భారీగా తరలి వచ్చిన బీజేపీ శ్రేణులు

బీజేపీ కార్యకర్త శ్రీశైలం కొన్న కొత్త ఆటోను

స్వయంగా నడిపిన కేంద్ర మంత్రి

సిరిసిల్లలో గణేశ్ మండపాలను సందర్శిస్తున్న

బండి సంజయ్

సిరిసిల్ల వెలుతురు సెప్టెంబర్ 19:

విద్యార్థులకు మరింత ఆకర్షనీయమైన రంగుల్లో యూనిఫాం

- వచ్చే ఏడాదికి ఇప్పటి నుంచే ప్రణాళిక **ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షనీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే యూనిఫాం, ఇతర సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ పిల్లలకు ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జత యూనిఫాంను నెలాఖరులోగా అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి అధికారులు తెలియజేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులందరికీ నోటు పుస్తకా లు పంపిణీ పూర్తయిందన్నారు. ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, స్పూన్లు, కప్పులు, కార్పెట్లు, బెడ్ షీట్లు, టవళ్లు పంపిణీ పూర్తయిందని సీఎంకు అధికారులు వివరించారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రి విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా 10 శాతం విద్యార్థులు పాఠశాలల్లో చేరే అవకాశం ఉన్నందున, అందుకు తగినట్లు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృప్తి వ్యక్తమైందని సీఎం అన్నారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు సబ్యసాచి ఘోష్, బాల మాయాదేవి, అహ్మద్ నదీమ్, దివ్య దేవరాజన్, నవీన్ నికోలస్, శ్రుతి ఓజా, సైదులు, సంతోష్ ,సీతా లక్ష్మి పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో 20వ రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

- నియామక పత్రాలు అందుకున్న 221 అభ్యర్థులు

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 19:

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ ఇనిస్టిట్యూట్‌లో 20వ రోజ్‌గార్ మేళాను కేంద్ర హోం వ్యవహారాల సహాయమంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. హైదరాబాద్ జోన్, సెంట్రల్ టాక్స్, కస్టమ్స్ విభాగం ఈ కార్యక్ర మాన్ని నిర్వహించింది. ఈ రోజ్‌గార్ మేళాలో 221 మంది అభ్యర్థులు నియామక పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ బండి సంజయ్ కుమార్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించిన 20వ రోజ్‌గార్ మేళాలో మొత్తం 51,000 నియామక పత్రాలను అందజేసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిబద్ధతను ఈ కార్యక్రమం తెలియజేస్తుందన్నారు.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు జరిగిన 19 రోజ్‌గార్ మేళా కార్యక్రమాల్లో మొత్తం 12.75 లక్షల నియామక పత్రాలను అందించినట్లు శ్రీ బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలన్న సంకల్పం దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కేంద్ర హోం వ్యవహారాల సహాయమంత్రి తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- శాఖల మధ్య సమన్వయంతో సకాలంలో భవనాల నిర్మాణం పూర్తి చేయాలి: మంత్రి సీతక్క

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన గ్రామపంచాయతీ భవనాలు, గ్రామ సమైక్య భవనాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు.

22ఎ సమస్యలకు త్వరలో ముగింపు

- 12 అంశాలలో ఇప్పటికే 2 అంశాలకు జీవో జారీ
- మరికొన్ని అంశాలపై తీపికబురు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

రాష్ట్రంలో భూసమస్యల పరిష్కారానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు శాసనసభలో ప్రకటన మేరకు త్వరలో ప్రజలకు తీపికబురు అందుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

▶ మిగతా 4లో

హాస్టళ్లలో నిర్లక్ష్యానికి తావులేదు..

- విద్యార్థుల భద్రత, భోజన నాణ్యతపై ప్రత్యేక నిఘా
- కలెక్టర్ల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యవేక్షణ..
- డైట్ అమలులో రాజీ వద్దు
- విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసు

కోవాలి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

దానం నాగేందర్ అనర్హత తీర్పు రాజ్యాంగ విజయం..

- ఫిరాయింపుల రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల బండారం బట్టబయలు: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ..బరితెగించి చట్టాన్ని ఉల్లంఘించడం, పార్లమెంటు ఆమోదించిన చట్టాలను గౌరవించకపోవడం, తమ రాజకీయ అవసరాల కోసం వాటిని పూర్తిగా దుర్వినియోగం చేయడం ఇప్పటికైనా మానాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి హితవు పలికారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో న్యాయస్థానం వెలువరించిన తీర్పు పట్ల యావత్ తెలంగాణ సమాజం, ప్రజలు అంతటా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా, ప్రజాభిప్రాయాన్ని పక్కనపెట్టి నాయకులను పార్టీలు మార్పించడం గత అనేక సంవత్సరాలుగా పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

దానం నాగేందర్ SLPపై ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కేవియట్

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 19,:

హైకోర్టు తీర్పుపై దానం నాగేందర్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ డైరీ నంబర్ 58219/2026గా నమోదైంది. ప్రస్తుతం ఈ పిటిషన్ పెండింగ్‌లో ఉంది. దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు, స్టే ఆదేశాలు జారీ చేయకముందు తమ వాదనలు కూడా వినాలని కోరుతూ బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేశారు. ఈ కేవియట్ నంబర్ 18053/2026గా నమోదైంది.కేవియట్ దాఖ లు చేయడం ద్వారా, దానం నాగేందర్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఏదైనా మధ్యంతర ఆదేశం జారీ చేసే ముందు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తరఫు వాదనలు వినాల్సి ఉంటుంది. దీంతో కేసులో పక్షాల వాద నలు విన్న తర్వాతే తదుపరి ఆదేశాలు వెలువడే అవకాశం ఉంది. ఈ పరిణామంతో దానం నాగేందర్ దాఖలు చేసిన SLPపై సుప్రీంకోర్టు విచారణపై రాజకీయ, న్యాయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



SUPREME COURT OF INDIA

Serial Number:	1
Caveat Number / Filing Date:	18053-2026 / 19-09-2026
State Lower Court Information:	TELANGANA High Court for The State of Telangana at Hyderabad
Cause Title:	ALLETI MAHESHWAR REDDY Vs. DANAM NAGENDER
Petitioner's Advocate:	MANISH TIWARI

సింగరేణి కార్మికుల ఇళ్ల స్థలాల సమస్యకు శాశ్వత పరిష్కారం

- పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి 45 రోజుల గడువు
- జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో త్రిసభ్య కమిటీల ఏర్పాటు

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 19:

దశాబ్ద కాలం తర్వాత ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు

- కార్మిక సంఘాల హక్కులను ప్రజాపాలన ప్రభుత్వం పునరుద్ధరించింది
- అక్టోబర్ 9న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆర్టీసీ కార్మిక లోకం స్వచ్ఛందంగా పాల్గొనాలి - మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

గత ప్రభుత్వ హయాంలో కాలరాసిన ఆర్టీసీ కార్మిక సంఘాల హక్కులను ప్రజాపాలన ప్రభుత్వం తిరిగి పునరుద్ధరిస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.దాదాపు దశాబ్దం తర్వాత తెలంగాణ ఆర్టీసీలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు జరగబోతున్నాయని మంత్రి తెలిపారు. ఆర్టీసీ కార్మిక సంఘాల చివరి గుర్తింపు ఎన్నికలు 2016 జూలై 19న జరిగాయని, ఆ ఎన్నికలకు అవకాశం లే కుండా పోయిందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషించాయని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ పోరాడిన అదే కార్మిక సంఘాల హక్కులను గత ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేసిందని విమర్శించారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- డ్రైనేజీలను వెంటనే క్లియర్ చేయాలి..
- ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 19:

యువతకు విమానయాన రంగంలో నాణ్యమైన సాంకేతిక, ప్రాక్టికల్ శిక్షణ.

- ఏవియేషన్ శిక్షణకు TGSAAతో సాంకేతిక విద్యాశాఖ కీలక ఒప్పందం.

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 19:

రాష్ట్రంలోని యువతకు విమానయాన రంగంలో నాణ్యమైన సాంకేతిక, ప్రాక్టికల్ శిక్షణ అందించేందుకు ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది.

▶ మిగతా 9లో

తెలంగాణను భవన్ లో ఏర్పాటు చేసిన మహాగణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

ఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 19:



భక్తి, శ్రద్ధలతో ఘనంగా మహాగణపతి పూజ నిర్వహించిన మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలవాలని , పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన దిశగా ముందుకు వెళ్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉండాలని భగవంతుని ప్రార్థించాను

తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే: మంత్రి ఉత్తమ్

- కోదాడ సభలో ప్రకటనకు మార్మోగిన హర్షధ్వానాలు
- మన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించడాన్ని మించిన ఆనందం లేదు
- దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగం వచ్చే వరకు అండగా ఉంటాం
- కోదాడలో త్వరలో 'టాస్క్' కేంద్రం: మంత్రి శ్రీధర్‌బాబు

వెలుతురు కోదాడ/హైదరాబాద్, సెప్టెంబర్ 19:

తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే: మంత్రి ఉత్తమ్

- **350 కంపెనీల ద్వారా 5,725 మంది అభ్యర్థుల ఎంపిక**

వెలుతురు కోదాడ/హైదరాబాద్, సెప్టెంబర్ 19:

తెలంగాణలో మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కోదాడలో శనివారం నిర్వహించిన భారీ మెగా జాబ్‌మేళాను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఈ ప్రకటన చేయగానే సభా ప్రాంగణం హర్ష ధ్వానాలతో మార్మోగింది.గత లోక్‌సభ ఎన్నికల్లో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు లభించిన భారీ ఆధిక్యమే ఈ ప్రాంతంలో పార్టీకి ఉన్న ప్రజాబలానికి నిదర్శనమని ఉత్తమ్ పేర్కొన్నారు. లక్షకు పైగా మెజారిటీ సాధించడంలో ఈ రెండు నియోజకవర్గాలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఏర్పడుతుందని స్పష్టం చేశారు.అనంతరం మెగా జాబ్‌మేళా ప్రాముఖ్యతను వివరిస్తూ, గ్రామీణ యువతకు ఉద్యోగ అవ కాశాలను నేరుగా అందుబాటులోకి తీసుకురావడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని చెప్పారు."పాఠశాలలు, కళాశాలలు నిర్మిస్తాం.. రహదారులు వేస్తాం.. ఎత్తిపోతల పథకాలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. కానీ మన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించినప్పుడు కలిగే ఆనందం వీట న్నింటికంటే గొప్పది" అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు.మెగా జాబ్‌మేళాకు దాదాపు 365 కంపెనీలను ఆహ్వానించగా, సుమారు 350 కంపెనీలు స్పందించి కోదాడకు వచ్చాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్లను తయారు చేసే తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ వంటి బహుళజాతి సంస్థలు హైదరాబాద్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, వాటికి పెద్ద సంఖ్యలో ఇంజినీర్లు అవ సరమవుతున్నారని చెప్పారు. అయితే కోదాడ, హుజూర్‌నగర్, నడిగూడెం, మునగాల వంటి ప్రాంతాలకు చెందిన ఇంజినీరింగ్ పట్టభద్రులు ఆ సంస్థలను నేరుగా సంప్రదించే అవకాశం లేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వివరించారు."మన యువత కంపెనీల వద్దకు వెళ్లలేని పరిస్థితి ఉంటే, కంపెనీలనే యువత వద్దకు తీసు కురావాలి. యువత, పరిశ్రమల మధ్య నేరుగా అనుసంధానం కల్పించాలనే ఆలోచనతోనే ఈ మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేశాం" అని ఉత్తమ్ తెలిపారు.తాను, కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి దశాబ్దాలుగా ఏర్పరచుకున్న పరిచయాలను ఉపయోగించి వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడామని చెప్పారు. పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్‌తోపాటు ఇతర ప్రభుత్వ సంస్థలు కూడా కంపెనీలను కోదాడకు తీసుకురా వడంలో సహకరించాయని వివరించారు.హైదరాబాద్‌కు దూరంగా, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుకు సమీపంలో ఉన్న కోదాడకు వందలాది కంపెనీలను రప్పించడం సాధారణ విషయం కాదన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతోపాటు ఖమ్మం ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఈ అవకాశంపై అవగాహన కల్పించేందుకు పత్రికలు, టెలివిజన్, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించామని చెప్పారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం క్యూఆర్ కోడ్‌లను పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.జాబ్‌మేళా విజయవంతానికి కృషి చేసిన సూర్యాపేట జిల్లా కలెక్టర్, ఎస్పీ, పరిశ్రమల శాఖ, సింగరేణి అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంతోనే తమ బాధ్యత ముగిసిపోదని ఉత్తమ్ స్పష్టం చేశారు. "ఇక్కడ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నా కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలి. ఈరోజే ఉద్యోగం వచ్చినా, పరిశీలించి తరువాత అవకాశం కల్పిస్తామని కంపెనీ చెప్పినా మేము ఫాలోఅప్ చేస్తాం. యువతకు ఉద్యోగం లభించే వరకు అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు.కోదాడతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ఉత్తమ్, 32 సంవత్సరాల క్రితం 1994లో తొలిసారిగా ఇక్కడి నుంచే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినట్లు తెలిపారు.

కోదాడలో త్వరలో 'టాస్క్' కేంద్రం

కోదాడలో త్వరలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్—'టాస్క్' కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. స్థానిక యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇచ్చి, మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఈ కేంద్రం లక్ష్యమని తెలిపారు.మెగా జాబ్‌మేళాలో మాట్లాడిన శ్రీధర్‌బాబు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అనంతరం మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.జాబ్‌మేళాలో పాల్గొన్న 350కి పైగా కంపెనీలు దాదాపు 5,725 మంది అభ్యర్థులను ప్రాథమికంగా ఎంపిక చేయడం గొప్ప విజయమని శ్రీధర్‌బాబు అభినందించారు. ఈ భారీ కార్యక్రమం విజయవంతం కావడానికి వారం రోజులుగా నిరంతరం శ్రమించిన అధికారులు, కంపెనీల ప్రతినిధు లు, సుమారు 700 మంది వాలంటీర్ల సేవలను ప్రశంసించారు.ప్రభుత్వం ఒక్కటే ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని, ప్రైవేటు రంగం కూడా ముందుకొచ్చి ఉపాధి అవకాశాల కల్పనలో కీలక పాత్ర పోషించాలని కోరారు. డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, డిప్లొమా, ఐటీఐ, ఫార్మసీ తదితర విద్యార్హతలు కలిగిన యువతకు పరిశ్రమలు విస్తృత అవకాశాలు కల్పించా లన్నారు. వందలాది కంపెనీలను గ్రామీణ యువత వద్దకు

తీసుకొచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావ తిరెడ్డిని శ్రీధర్‌బాబు ప్రత్యేకంగా అభినందించారు. కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొనేలా ఉత్తమ్ వ్యక్తిగతంగా పలుమార్లు సంప్రదింపులు జరిపారని చెప్పారు.ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి విజ్ఞప్తి మేరకు కోదాడలో వీలైనంత త్వరగా 'టాస్క్' కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కేంద్రం స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ అందించే ప్రధాన వేదికగా మారడంతోపాటు వారిని పరిశ్రమల అవస రాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతుందని తెలిపారు.ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న యువత వాటిని తమ జీవిత ప్రయాణంలో తొలి అడుగుగా భావించాలని శ్రీధర్‌బాబు సూచించారు. నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూ కష్టపడి పనిచేయాలని కోరారు. ప్రస్తుతం ఉద్యోగాలు పొందిన వారిలో కొందరు భవిష్యత్తులో పారి శ్రామికవేత్తలుగా ఎదిగి, తిరిగి కోదాడకు వచ్చి మరికొంకి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- **డ్రైనేజీలను వెంటనే క్లియర్ చేయాలి..**
- **ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**
- **అత్యవసర పరిస్థితులకు వేగంగా స్పందించాలి: సీఎస్ సంజయ్ జాజు**

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 19:

రాష్ట్రంలో భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు సంబంధిత అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, పోలీస్ కమిషనరేట్ల ఉన్నతాధికారులతో వర్షాల నేపథ్యంలో చేపట్టిన ముందస్తు చర్యలు, సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో ఉండాలని సీఎస్ ఆదేశించారు. ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు, డ్రైనేజీ వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలని, నీరు నిలిచే ప్రాంతాల్లో డ్రైనేజీలను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. వర్షాల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే వేగంగా స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సమాచారం ప్రకారం, భారీ వర్షాల నేపథ్యంలో రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు/ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. గంటకు 40 కిలోమీటర్ల వరకు ఉపరితల గాలులు వీచే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు, ఫీల్డ్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అవస రమైన సహాయాన్ని అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ ఆదేశించారు.

హైదరాబాద్‌లో 20వ రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 19, 2026:

.2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధన పట్ల ప్రభుత్వానికున్న నిబద్ధతను తెలియజేస్తూ... యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు, వారికి మద్దతిచ్చేందుకు స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, సంక్షేమ పథకాలు, ఎన్నో ఇతర కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు.కొత్తగా నియమితులైన అభ్యర్థులను శ్రీ బండి సంజయ్ కుమార్ అభినందించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించటం... ఎంతోమంది అభ్యర్థులు, వారి కుటుంబాలకు కీలక ఘట్టమన్నారు. అంకితభావంతో పనిచేస్తూ దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారిని ప్రోత్సహించారు.సభకు హాజరైన వారికి హైదరాబాద్ జోన్ సెంట్రల్ టాక్స్, కస్టమ్స్ చీఫ్ కమిషనర్, ఐఆర్ఎస్ శ్రీ అరుణ్ కుమార్ స్వాగతం పలికారు. నూతన ఉద్యోగుల రాక ప్రభుత్వ సేవలకు సంబంధించి కొత్త ఆలోచనలు, ఉత్సాహాన్ని తీసుకొస్తుందన్నారు. హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ (ఎన్ఏసీఐఎన్)లో నూతనంగా నియమితులైన 221 మంది అభ్యర్థులు శిక్షణ పొందుతారని తెలిపారు. జీఎస్టీ, కస్టమ్స్, సంబంధిత చట్టాలు, కార్యాలయ విధానాలు, ప్రయోగాత్మకంగా పనితీరు గురించి శిక్షణ ఉంటుంది. తెలంగాణ పోలీసు అకాడమీ సహకారంతో ఇన్‌స్పెక్టర్లకు ప్రత్యేక ఆయుధ నైపుణ్య శిక్షణను కూడా అందిస్తారు. నూతనంగా నియమితులైన ఉద్యోగులు నిబద్ధతతో, అంకితభావంతో విధులను నిర్వర్తిం చాలని... "పౌరుడు, పన్ను చెల్లింపుదారుడు, దేశం తొలి ప్రాధాన్యత" సూత్రాన్ని పాటించాలని శ్రీ అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో వారు చేసే పని ప్రభుత్వ విధానాల కచ్చితమైన అమలుకు, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్య సాధనకు తోడ్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జీఎస్టీ కమిషనరేట్ ప్రిన్సిపల్ కమిషనర్ ఐఆర్ఎస్ శ్రీ ఎన్.జే. కుమరేష్, ఉన్నతాధికారులు, నూతనంగా నియమితులైన అభ్యర్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దానం నాగేందర్ అనర్హత తీర్పు రాజ్యాంగ విజయం..

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ తరఫున వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇదే విధంగా ఫిరాయింపులను ప్రోత్స హించారని, ఆ తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కూడా అదే పద్ధతిలో చట్టాలను ఉల్లంఘించి కొనసా గారని గుర్తుచేశారు. నాడు కాంగ్రెస్ నుంచి గెలిచిన శ్రీమతి సబితా ఇంద్రారెడ్డిని కనీసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించకుండానే బీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రి పదవి ఇచ్చారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే అడుగుజాడల్లో నడుస్తోందని విమర్శించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, చట్టానికి విరుద్ధంగా పార్టీ మారిన దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌ను స్పీకర్ కొట్టివేయడాన్ని సవాలు చేస్తూ భారతీయ జనతా పార్టీ తరఫున రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఉల్లంఘించడమేనని న్యాయస్థానం గుర్తించిందని తెలిపారు. స్పీకర్ నిర్ణయాన్ని పక్కనపెట్టిన హైకోర్టు.. దానం నాగేందర్ ఏ రోజైతే లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ వేశారో, ఆ రోజు నుంచే శాసనస భ్యుడిగా కొనసాగడానికి వీలు లేదని స్పష్టం చేస్తూ ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయడం అత్యంత సమంజసమైన, న్యాయమైన తీర్పు అని కొనియాడారు. రాజ్యాంగాన్ని గౌరవించే, చట్టాన్ని ఇనుమడింపజేసే ఈ చరిత్రాత్మక తీర్పును నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు.ఢిల్లీ వేదికగా రాజ్యాంగ పుస్తకం పట్టుకుని 'సంవిధాన్ బచావో' అని తిరిగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీరు పచ్చి బూటకమని కిషన్ రెడ్డి మండిపడ్డారు. అసెంబ్లీ రికార్డుల ప్రకారం దానం నాగేందర్ ఇంకా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నారని తెలిసిన ప్పటికీ, కాంగ్రెస్ హైకమాండ్ ఆయనకు ఏ ప్రాతిపదికన ఎంపీ టికెట్ ఇచ్చిందో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పు పట్ల రాహుల్ గాంధీ స్పందన ఏమిటో తెలియజేయాలన్నారు. ఢిల్లీ నుంచి తమ పార్టీ అభ్యర్థిగా టికెట్ ఇచ్చే నాటికి ఆయన అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నారనే విషయం తెలిసినా ఈ నిర్ణయం ఎలా తీసుకున్నారని నిలదీశారు. రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు గానీ, రాహుల్ గాంధీకి గానీ ఉందా అని ప్రశ్నించారు. గతంలో సీపీఐ, బీఎస్పీ సహా అనేక పార్టీలను చీల్చిన చరిత్ర కాంగ్రెస్‌దేనని గుర్తుచేస్తూ, ఇలాంటి దుర్మార్గపు, రాజ్యాంగ వ్యతిరేక, అవినీతి పాలన పట్ల తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఆలోచిం చాలని పిలుపునిచ్చారు.అధికార దుర్వినియోగం, అవినీతి విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఎలాంటి తేడా లేదని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. అప్పుడు కేటీఆర్ అనేక దుకాణాలు ఓపెన్ చేస్తే, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అనేక దుకాణాలు ఓపెన్ చేసి వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేనికోసం తెలంగాణ తెచ్చుకున్నామని ఆయన ప్రశ్నించారు? విచ్చలవిడిగా అప్పులు చేయడానికా, ఉన్న భూములు అమ్ముకోవడానికా, లిక్కర్ దందా పెంచడానికా, భూములు ఆక్రమించుకోవడానికా, కుటుంబ పాలన తెచ్చుకోవడానికా, ఇచ్చిన హామీలను విస్మరించ డానికా అని నిలదీశారు. 1,200 మంది తెలంగాణ బిడ్డలు ఆత్మబలిదానాలు చేసుకున్నది ఈ స్వార్థపూరిత, అక్రమ పాలన కోసం కాదని, నాలుగు కోట్ల ప్రజల ఆశలను వమ్ము చేసేందుకేనా అని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ముందు ఒకరు బట్టలు ఇప్పుకోవడం, మరొకరు ఇప్పించడంలాంటి డ్రామాలు ఆడుతున్నారని, "నువ్వు కొట్టినట్లు చెయ్.. నేను ఏడ్చినట్టు చేస్తా" అన్నట్లుగా రెండు పార్టీల తీరు ఉందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి అనేక అవినీతి ఆరోపణలు చేసినా ఏ ఒక్కదానిపైనా చర్యలు తీసుకోలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలేశ్వరమైందని, లక్ష కోట్లు గోదావరిలో పోశారని అసెంబ్లీలో మాట్లాడుతున్న ముఖ్య మంత్రి.. అధికారంలో, పోలీసు వ్యవస్థ చేతిలో ఉన్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రెవెన్యూ శాఖ పూర్తిగా అధ్వానంగా మారిందని, ఈ రెండు పార్టీలు ప్రజల తీర్పును కాలరాసే, అధికార దుర్వినియోగానికి పాల్పడే పార్టీలేనని స్పష్టం చేశారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ కూడా దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని, ఎస్సీ, ఎస్టీలకు మూడెకరాల భూమి, దళిత కుటుంబాలకు రూ. 10 లక్షల ఆర్థిక సహాయం, నిరుద్యోగ భృతి ఇస్తామని, హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో లండన్ లాగా డెవలప్ చేస్తామని మాయమాటలు చెప్పిందని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కేసీఆర్ నోటికి ఏది వస్తే అది హామీలిచ్చి, విపరీతంగా అప్పులు చేసి, గ్రామాలలో మద్యం ఏరులై పారించి, ఒక చేత్తో సంక్షేమ పథకాలు ఇస్తూ మరో చేత్తో బీరు, బ్రాందీ పేరుతో ప్రజల కష్టార్జితాన్ని కొల్లగొట్టారని విమర్శించారు. అప్పట్లో ఎక్కడ పడితే అక్కడ ప్రభుత్వ భూములు వేలం వేయడం, ధరణి పేరుతో సామాన్య ప్రజలను, రైతులను ఇబ్బంది పెట్టడం, హైదరాబాద్‌లో భూదందాలకు తెరలేపడం బీఆర్ఎస్ చేసిందని మండిపడ్డారు. నేడు కాంగ్రెస్ పార్టీ తీరు కూడా అలాగే ఉందని, "నువ్వు పీనుగలు తింటే నేను ఏనుగలు తింటాను, నువ్వు ఒక కన్ను పీకితే నేను రెండు కండ్లు పీకుతాను, నువ్వు షర్ట్ విప్పితే నేను ప్యాంటు ఇప్పుతాను, నువ్వు తొండలను వదిలితే నేను బల్లులను వదులుతాను" అన్నట్లుగా రెండు పార్టీల వ్యవహారశైలి ఉందని విమర్శించారు. సెంట్రల్ యూనివర్సిటీ, ఉర్దూ యూనివర్సిటీ, ఎస్బీఐ, హౌసింగ్ బోర్డు పార్కులు, కాలనీలలో షాపుల స్థలాలను సైతం అమ్ముతున్నారని, కృత్రిమంగా భూముల ధరలను పెంచి నాడు కేసీఆర్ ఎలా హైప్ సృష్టించాడో, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇద్దరు ముఖ్యమంత్రులు తమ తర్వాత తెలంగాణ ఉండొద్దు, పిల్లల భవిష్యత్తు ఉండొద్దు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. భావి తరాల అవసరాల కోసం భూములను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి ఇప్పటికే హైదరాబాద్‌ను కాంక్రీట్ జంగిల్‌గా మార్చేశారని విమర్శించారు. మనం ఉన్నా లేకపోయినా వేల సంవత్సరా లు ఉండే ఈ భూమిని, ప్రజల అవసరాల కోసం కొన్ని ఓపెన్ ల్యాండ్స్‌ను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని హితవు పలికారు. అధికార దాహంతో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఈ రెండు పార్టీలకు అలవాటుగా మారిందని, బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు ఏమాత్రం తేడా లేదని స్పష్టం చేశారు. అప్పట్లో కేసీఆర్ కుటుంబం, నేడు నెహ్రూ కుటుంబం.. అంతే తేడా అని, రెండు కూడా కుటుంబ పార్టీలేనని, ఫిరాయింపులను ప్రోత్సహించి చట్టాలకు తూట్లు పొడిచే పార్టీలేనని దుయ్యబట్టారు.ఏ రకంగా మీకు ఓటు వేసి గెలిపించారో, అదే చేతులతో, అదే ఆలోచనతో మిమ్ములను ఫామ్‌హౌస్‌లకు, గండిపేటలో ఉన్నటువంటి మరో ఫామ్ హౌస్‌లకు పంపడం తెలంగాణ ప్రజలకు బాగా తెలుసని కిషన్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలను, విద్యావంతులను, మేధావులను, కవులు, కళాకా రులను కోరుతున్నానని.. అసలు మనం ఏం కోరుకున్నాం, ఏం ఆశించి పోరాటం చేశాం, ఏమి సాధిద్దాం అనుకున్నాం, ఈ రెండు పార్టీల పాలనలో మనకు ఒరగబెట్టింది ఏమిటి అనే అంశాలపై తీవ్రంగా ఆలోచించాలని పిలుపునిచ్చారు.

సింగరేణి కార్మికుల ఇళ్ల స్థలాల సమస్యకు శాశ్వత పరిష్కారం

- **రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 19:

తెలంగాణ నేలకు వెలుగులు పంచేందుకు భూమి పొరల్లోకి దిగి, తమ చెమటను నల్ల బంగారంగా మారుస్తున్న సింగరేణి కార్మికుల సేవలు వెలకట్టలేనివని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.సింగరేణి కుటుంబాలు దశాబ్దాలుగా నివసిస్తున్న తమ ఇళ్ల స్థలాలపై హక్కు పత్రాల కోసం నిరీక్షిస్తున్నాయని, వారి సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికేలా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సింగరేణి బొగ్గు బెల్ట్ ప్రాంతంలోని ఇళ్ల స్థలాల సమస్యకు చట్టబద్ధమైన పరిష్కారం చూపుతూ, అర్హులైన కుటుంబాలకు హక్కు కల్పించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. సింగరేణి కార్మికుల ఇండ్ల స్థలాల సమస్యపై శనివారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ..దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి సమయంలో జారీ చేసిన జి. ఓ. నె. 76, పరిగణ నలోకి తీసుకొని, భూముల స్వభావం, ప్రభుత్వ/సింగరేణి హక్కులు, ప్రస్తుత నివాస పరిస్థితులు, చట్టపరమైన అంశాలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

45 రోజుల్లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం

సింగరేణి బొగ్గు బెల్ట్ పరిధిలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గౌరవ హైకోర్టు ఆదేశాలకు లోబడి 45 రోజుల్లోపు పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు.పెండింగ్ దరఖాస్తుల పరిశీలన, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధి, జిల్లా రిజిస్ట్రార్ సభ్యులుగా ఈ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు.దర

ఖాస్తుల పరిశీలనలో ఏవైనా అవకతవకలు లేదా నిబంధ నలకు సంబంధించిన అంశాలు గుర్తిస్తే, అమలులో ఉన్న చట్టాలు, నిబంధనల ప్రకారం వాటిని సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు.దశాబ్దాలుగా సింగరేణి ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న కుటుంబాలకు చట్టబద్ధమైన హక్కు కల్పించడం తమ ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరిగేలా నిబంధనల ప్రకారం ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను సోషల్ మీడియా ద్వారా ఎండగట్టాలి: సుప్రియా శ్రీనేత్

- రేవంత్ ప్రజా ప్రభుత్వం—మహేశ్ కుమార్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ కార్యక్రమాలపై ఏఐసీసీలో విస్తృత చర్చ
- పి. ప్రసన్న కుమార్ శర్మ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, Attached to పీసీసీ ప్రెసిడెంట్స్ ఆఫీస్

న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 19:

దేశంలో పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత, బడుగు—బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడంలో కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం మరింత చురుకైన పాత్ర పోషించాలని AICC Social Media & Digital Platforms Chairperson శ్రీమతి సుప్రియా శ్రీనేత్ సూచించారు.న్యూఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో సుప్రియా శ్రీనేత్‌ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ప్రసన్న కుమార్ శర్మ, శ్రీ కొప్పుల ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ సంక్షేమ—అభివృద్ధి కార్యక్రమాలు, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్ నాయకత్వంలో పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.సుప్రియా శ్రీనేత్ గతంలో కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలపై కాంగ్రెస్ తరఫున పలు సందర్భాల్లో తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా ప్రజా సమస్యలు, ఆర్థిక అంశాలు, ప్రభుత్వ విధానాలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో కాంగ్రెస్ కమ్యూనికేషన్ వ్యవస్థ కీలకమని ఆమె పేర్కొన్న సందర్భాలు ఉన్నాయి. (Indian National Congress)

"ప్రజల సమస్యలపై బీజేపీని ప్రశ్నించాలి"

సమావేశంలో దేశంలో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పేద—మధ్యతరగతి వర్గాలపై పడుతున్న ఆర్థిక భారాలు, రైతులు, కార్మికులు, యువత, మహిళలు మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాలకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటాన్ని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరాన్ని చర్చించారు.బీజేపీ ప్రభుత్వ విధానాలపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలను కేవలం రాజకీయ ఆరోపణల స్థాయిలో కాకుండా వాస్తవాలు, గణాంకాలు, ప్రజలకు సంబంధించిన ప్రత్యక్ష సమస్యల ఆధారంగా సోషల్ మీడియా ద్వారా వివరించాలని ఈ సందర్భంగా చర్చ జరిగినట్లు ప్రసన్న కుమార్ శర్మ, ప్రవీణ్ కుమార్ తెలిపారు.ప్రజలకు సంబంధించిన అంశాలను పక్కన పెట్టి రాజకీయ ప్రచారానికే ప్రాధాన్యత ఇవ్వకుండా, పేదలు మరియు బలహీన వర్గాలకు సంబంధించిన సమస్యలను జాతీయ స్థాయిలో చర్చకు తీసుకురావడమే కాంగ్రెస్ లక్ష్యమని వారు పేర్కొన్నారు.

రేవంత్ ప్రభుత్వం సంక్షేమ—అభివృద్ధి కార్యక్రమాలు

తెలంగాణలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సుప్రియా శ్రీనేత్ గారి దృష్టికి తీసుకెళ్లారు.రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత విద్యుత్, పంటల కొనుగోలు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు రుణాలు, యువతకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి కార్యక్రమాలను వారు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వివరాల ప్రకారం 2026లో రైతు భరోసా కింద ఇప్పటివరకు రూ.36 వేల కోట్లకు పైగా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు, 25 లక్షల మందికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. (తెలంగాణ)అలాగే ఇందిరమ్మ ఇళ్ల తొలి దశలో 4.50 లక్షల ఇళ్లకు మంజూరు ఇచ్చి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల సహాయం అందిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు సెప్టెంబర్ 2026లో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. (తెలంగాణ)

యువతకు ఉద్యోగాలు — మహిళలకు ఆర్థిక సాధికారత

తెలంగాణ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలను కూడా నాయకులు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ తాజా ప్రకటన ప్రకారం రెండు సంవత్సరాల కాలంలో సుమారు 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. (తెలంగాణ) మహిళల ఆర్థిక సాధికారత కోసం ఉచిత ఆర్టీసీ ప్రయాణం, మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు, మహిళా సంఘాలకు బస్సులు మరియు సౌర విద్యుత్ ప్రాజెక్టుల వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టినట్లు అధికారిక ప్రకటనల్లో పేర్కొంది.

మహేశ్ కుమార్ గౌడ్ రెండేళ్ల నాయకత్వంపై ప్రత్యేక చర్చ

టీపీసీసీ అధ్యక్షులు బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్ గారు అధ్యక్ష బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలను కూడా సుప్రియా శ్రీనేత్ గారి దృష్టికి తీసుకెళ్లారు.మహేశ్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయడం, బూత్ స్థాయి

సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం, కార్యకర్తలతో నిరంతర సమన్వయం, BLA-1, BLA-2, SIR వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలను వారు వివరించారు.ప్రభుత్వం—పార్టీ మధ్య సమన్వయంతో ప్రజలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింత బలపడే విధంగా టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వారు తెలిపారు.

తెలంగాణ విజయాలను జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ప్రసన్న కుమార్ శర్మ, ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.రైతు సంక్షేమం, మహిళా సాధికారత, పేదలకు గృహాలు, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, యువతకు ఉద్యోగాలు, విద్య, సామాజిక న్యాయం వంటి అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు కోరారు.అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చేస్తు న్న కార్యక్రమాలకు సోషల్ మీడియా ద్వారా మరింత ప్రచారం కల్పించడంతో పాటు, ప్రతి నియోజకవర్గం నుంచి ప్రజల సమస్యలు మరియు పార్టీ కార్యక్రమాలను రాష్ట్ర, జాతీయ స్థాయికి అనుసంధానం చేయాలని సూచించారు.

"సోషల్ మీడియా ప్రజా పోరాటానికి బలమైన వేదిక"

ప్రస్తుతం సోషల్ మీడియా కేవలం రాజకీయ ప్రచార వేదిక మాత్రమే కాకుండా ప్రజల సమస్యలను ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లే కీలక సాధనంగా మారిందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పేదలు, రైతులు, యువత, మహిళలు, కార్మికులు, బడుగు—బలహీన వర్గాలకు సంబంధించిన అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడంలో కాంగ్రెస్ సోషల్ మీడియా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చర్చించారు."తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ—అభివృద్ధి కార్యక్రమాలు, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తున్న కార్యక్రమాలు రెండూ సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లేలా సోషల్ మీడియా వ్యవస్థను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి" అని ప్రశాంత్ కుమార్ శర్మ, ప్రవీణ్ కుమార్ తెలిపారు.సుప్రియా శ్రీనేత్‌తో జరిగిన సమావేశం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం, డిజిటల్ కమ్యూనికేషన్ మరియు జాతీయ స్థాయిలో తెలంగాణ కాంగ్రెస్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ఉపయోగకరంగా నిలిచిందని వారు పేర్కొన్నారు.

పి. ప్రసన్న కుమార్ శర్మ
ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, Attached to పీసీసీ ప్రెసిడెంట్స్ ఆఫీస్

మొన్న జరిగిన దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ సదస్సు నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్ష — అధికారులకు కీలక ఆదేశాలు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

మొన్న జరిగిన దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ సదస్సులో ప్రస్తావనకు వచ్చిన అంశాల ఆధారంగా, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు నేడు సచివాలయంలో వ్యవసాయ శాఖపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి, శాఖలోని వివిధ విభాగాల అధిపతులు (HoDs), వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ల వైస్ చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఎరువుల సమతుల్య వినియోగం, పప్పుధాన్యాలు, విత్తన లభ్యత, వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి, పురుగుమందుల నాణ్యత నియంత్రణ, ప్రకృతి/సేంద్రియ వ్యవసాయం, రైతు నేస్తం వినియోగం, పథకాల ప్రచారం తదితర అంశాలపై మంత్రి అంశం వారీగా లోతైన సమీక్ష జరిపి, స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శాఖలోని వివిధ విభాగాల పనితీరుపై సమీక్షిస్తూ, గుర్తించిన లోటుపాట్లను సాకుగా చూపకుండా తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టంగా ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని, లక్ష్యాలకు వాస్తవ పురోగతికి మధ్య అంతరం ఉన్న ప్రతి అంశంలోనూ కాలబద్ధ ప్రణాళికతో ముందుకు సాగాలని, క్షేత్రస్థాయి అధికారుల జవాబుదారీతనాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనేక అంశాలలో పురోగతి బాగున్నప్పటికి , కొన్ని అంశాలు ఉదాహరణకు ప్రతి సంవత్సరం పెరుగుతున్న రసాయన ఎరువుల వాడకం, పంట మార్పిడి లేకపోవడం, ఎరువుల వినియోగంలో తీవ్ర అసమతుల్యత పై ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రస్తుతం N:P:K నిష్పత్తి 14.9 : 5.7 : 1గా ఉండగా, ఉండాల్సిన ఆదర్శ నిష్పత్తి 4 : 2 : 1 మాత్రమేనని, యూరియా వినియోగం హెక్టారుకు 217 కిలోలుగా ఉండి జాతీయ సగటు 160 కిలోల కంటే గణనీయంగా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. దీనిపై తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఆదేశిస్తూ, అవసరమైన చర్యలు యూనివర్సిటీల భాగస్వామ్యంతో తీసుకోవాలని ఆదేశించారు. సూక్ష్మ పోషకాలు, జీవ ఎరువులు, గ్రీన్ మ్యాన్యూర్, ఫెర్టిగేషన్ వినియోగాన్ని పెంచేదిశగా ప్రయత్నాలు చేయాల్సిందిగా సూచించారు. రాష్ట్రంలో ఎరువుల మరియు పురుగుమందుల నాణ్యత నియంత్రణ తీరుపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. Cluster → Certification → FPO → Processing/Packing → Branding → Market అనే విధానంలో ముందుకు సాగాలని, ఎంపిక చేసిన పంటలు/ప్రాంతాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేసి "Telangana Natural Farming Brand"గా మార్కెటింగ్ చేసే అవకాశాన్ని పరిశీలించాలని ఆదేశించారు.నకిలీ (Misbranded), నాసిరకం (Substandard) ఉత్పత్తులపై నమోదైన ప్రతి కేసులోనూ కచ్చితమైన ఫాలో-అప్ చర్యలు తీసుకోవాలని, నమూనాల సేకరణ నుంచి కోర్టు కేసు వరకు మొత్తం ప్రక్రియను డిజిటల్ పద్ధతిలో ట్రాక్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఉన్న లేబొరేటరీలకు వేగంగా NABL గుర్తింపు తీసుకురావాలని, అదనపు టెస్టింగ్ సామర్థ్యాన్ని కల్పించాలని, విచారణలు-ప్రాసిక్యూషన్ ప్రక్రియలు ఆలస్యం కాకుండా నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.పప్పుధాన్యాల సాగు విస్తీర్ణంలో రాష్ట్రం లక్ష్యానికి మించి (127%) సాధించినందుకు మంత్రి అభినందించారు. అయితే ధృవీకరించిన విత్తన ఉత్పత్తిలో కేవలం 47%, పంపిణీలో కేవలం 34% మాత్రమే సాధించినట్లు గుర్తించి, దీనిపై తగు చర్యలు తీసుకోవలసిందిగా సూచించారు:.రాబోయే రబీ సాగుకు అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. AIF [Agriculture Infrastructure Fund] కింద మంజూరైన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు. కేవలం మంజూరు మొత్తాన్ని పెంచడం కాకుండా, వాస్తవంగా నెలకొల్పబడుతున్న మౌలిక సదుపాయాలు, వాటివల్ల రైతుకు కలుగుతున్న విలువ జోడింపుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ నేపథ్యంలో కూరగాయలను కాపాడేందుకు కూల్ చెయిన్స్ (Cool Chains) ఏర్పాటు, SHGలు, FPOల ఆధ్వర్యంలో పప్పు మిల్లులు (Dal Mills), నూనె మిల్లుల (Oil Mills) స్థాపనను ప్రోత్సహించాలి. Cluster → Certification → FPO → Processing/Packing → Branding → Market అనే విధానంలో ముందుకు సాగాలని, ఎంపిక చేసిన పంటలు/ప్రాంతాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేసి "Telangana Natural Farming Brand"గా మార్కెటింగ్ చేసే అవకాశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. రైతు నేస్తం (Rythu Nestam) వ్యవస్థను కేవలం వ్యవసాయ శాఖకే పరిమితం చేయకుండా, ఉద్యానవనశాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ, సహకార శాఖ వంటి అన్ని వ్యవసాయ అనుబంధ శాఖలు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.<ప్రకృతి వ్యవసాయాన్ని కేవలం విస్తీర్ణం పెంచే లక్ష్యంగా కాకుండా మార్కెట్తో అనుసంధానం చేయాలని మంత్రి నొక్కి చెప్పారు. Cluster → Certification → FPO → Processing/Packing → Branding → Market అనే విధానంలో ముందుకు సాగాలని, ఎంపిక చేసిన పంటలు/ప్రాంతాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేసి "Telangana Natural Farming Brand"గా మార్కెటింగ్ చేసే అవకాశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. రైతులను ప్రోత్సహించడంతో పాటు వారి ఉత్పత్తులకు ప్రీమియం మార్కెట్ కల్పించడం ద్వారానే ఈ విధానం విజయవంతమవుతుందని పేర్కొన్నారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వ్యవసాయ పథకాలపై రైతులలో అవగాహన ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, వాటిని గ్రామస్థాయి వరకు విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి ఆదేశించారు. తెలుగులో సులభమైన భాషలోh ప్రచార సామగ్రి, మీడియా ప్రచారం, రైతు చైతన్య కార్యక్రమాల ద్వారా పథకాల ప్రయోజనాలు ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి, వివిధ విభాగాల HoDs, కార్పొరేషన్ల వైస్ చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

విదేశీ అవకాశాల ద్వారాలు మూసుకుంటున్న వేళ..
కోదాడ జాబ్ మేళా కొత్త ఆశాకిరణం

- రాష్ట్రంలోనే అపూర్వమైన రీతిలో భారీ ఉద్యోగ మేళా
- తెలంగాణవ్యాప్తంగా ఇటువంటి జాబ్ మేళాలు నిర్వహించాలి
- యువత ఉద్యోగార్థులుగా కాకుండా.. ఉపాధి ప్రదాతలుగా ఎదగాలి
- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

కోదాడ, వెలుతురు సెప్టెంబర్ 19:

అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో భారతీయ యువతకు ఉద్యోగ అవకాశాలు క్రమంగా తగ్గుతున్న వేళ, సుమారు 350 కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన కోదాడ మెగా జాబ్ మేళా తెలంగాణ నిరుద్యోగ యువతకు కొత్త ఆశాకిరణంగా నిలిచిందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి భారీ ఉద్యోగ మేళాలు నిర్వహించి, అర్హత కలిగిన యువతను నేరుగా ప్రముఖ సంస్థలతో అనుసంధానం చేయాలని ఆయన ఆకాంక్షించారు.శనివారం కోదాడలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో వేలాది మంది ఉద్యోగార్థులను ఉద్దేశించి స్పీకర్ ప్రసంగించారు. విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు పొందడం రోజురోజుకూ కష్టంగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సుమారు 350 కంపెనీలను కోదాడకు తీసుకురావడం అసాధారణమైన విజయమని కొనియాడారు.తాను దాదాపు 30 నుంచి 35 సంవత్సరాలుగా రాజకీయ, ప్రజాజీవితంలో ఉన్నప్పటికీ ఇంత భారీ స్థాయిలో నిర్వహించిన ఉద్యోగ మేళాను ఎప్పుడూ చూడలేదన్నారు. ఇది ఒక్కరోజు కార్యక్రమంగా మిగిలిపోకూడదని, తెలంగాణవ్యాప్తంగా నిరంతరం ఇటువంటి జాబ్ మేళాలు నిర్వహించాలని సూచించారు. కోదాడతోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఈ మేళా గొప్ప అవకాశమని పేర్కొన్నారు.ఈ జాబ్ మేళా కేవలం ఉద్యోగ నియామక కార్యక్రమం మాత్రమే కాదని, వేలాది మంది యువత జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది అని స్పీకర్ అభివర్ణించారు. ఉద్యోగం సాధించాలన్న పట్టుదల ప్రతి అభ్యర్థి కళ్లలో కనిపిస్తోందని, ఆ సంకల్పమే వారిని విజయతీరాలకు చేరుస్తుందని చెప్పారు.ఒక్క ఉద్యోగం ఒక వ్యక్తి జీవితాన్నే కాకుండా, ఆ కుటుంబం మొత్తానికి భరోసానిస్తుందని ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఇప్పటికే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగ ప్రకటనలు వెలువరిస్తామని తెలిపారు. నిరుద్యోగ యువత కలలను ప్రజా ప్రభుత్వం తప్పకుండా సాకారం చేస్తుందని స్పష్టం చేశారు.గతంలో హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాకు 20 వేల నుంచి 30 వేల మంది వరకు అభ్యర్థులు హాజరయ్యారని, దాదాపు మూడు వేల మంది ఉద్యోగాలు పొందారని గుర్తుచేశారు. సుమారు 350 కంపెనీల భాగస్వామ్యంతో కోదాడలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా అంతకంటే భారీ స్థాయిలో జరుగుతోందన్నారు.ఇంటర్వ్యూలంటే భయపడవద్దని, తొలి ప్రయత్నంలో ఉద్యోగం రాకపోయినా నిరుత్సాహానికి గురికావద్దని అభ్యర్థులకు సూచించారు. ఈరోజు పొందిన ఇంటర్వ్యూ అనుభవం రేపటి విజయా నికి పునాది అవుతుందన్నారు. విజయం ఎల్లప్పుడూ జీవితాన్ని ఎలా ఎదుర్కోవాలో నేర్పకపోవచ్చని, కానీ ఓటమి మాత్రం తిరిగి ఎలా నిలబడాలో నేర్పుతుందని స్ఫూర్తిదాయకంగా చెప్పారు. ఒక కంపెనీ అవకాశం ఇవ్వకపోతే, మరో కంపెనీ మీ ప్రతిభను గుర్తించేందుకు సిద్ధంగా ఉండొచ్చని యువతలో ధైర్యం నింపారు.డిగ్రీ, ఇంజినీరింగ్, సాంకేతిక విద్య తదితర అర్హతలు కలిగిన అభ్యర్థులకు వారి నైపుణ్యాలకు సరిపోయే కంపెనీలను ఎంపిక చేసుకునే అవకాశం ఈ మేళాలో ఉందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడమే కాకుండా, ప్రపంచస్థా యి పోటీని ఎదుర్కొనేలా వారిని తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం విస్తృత లక్ష్యమని వివరించారు. రేపు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలి" అని పిలుపునిచ్చారు.ఇంత భారీ ఉద్యోగ మేళాను నిర్వహించిన రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డిని స్పీకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రాంత యువతకు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి దృఢమైన అండగా నిలుస్తున్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు.

సిద్దిపేట నుండి గజ్వేల్ వెళుతున్న
కారు డివైడర్ ను ఢీ కొని పల్టీలు కొట్టిన వైనం

- కారు ఎయిర్ బ్యాగ్ తెరుచుకోవడంతో తప్పిన ప్రాణాపాయం
- కూతురుకు తీవ్ర గాయాలు
- కారులో తండ్రి డ్రైవ్ చేస్తుండగా భార్య ఫ్రంట్ సీట్లో కూర్చోగా, కూతురు వెనుకసీట్లో కూర్చున్నారు.
- ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో భార్య, భర్త సేఫ్
- కూతురు తల, ముక్కుకు తీవ్ర గాయాలు
- సిద్దిపేటలో ఎగ్జామ్ రాసిన కూతురును గజ్వేల్ కు తీసుకొస్తుండగా ఘటన

- అదే సమయంలో సిరిసిల్ల వెళ్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్
- హుటాహుటిన కారు వద్దకు వెళ్లి భద్రతా సిబ్బందితో కలిసి బాధితులని కారులోనుండి బయటకు తీసిన కేంద్ర మంత్రి
- పోలీస్ వాహనంలో వెంటనే ఆసుపత్రికి తరలించిన బండి సంజయ్
- మెరుగైన వైద్యం అందించాలని పోలీసులను కోరిన కేంద్ర మంత్రి

సిద్దిపేట వెలుతురు సెప్టెంబర్ 19:

గణేశ్ నిమజ్జనానికి నీళ్లు వదలకపోతే రోడ్లపైనే విగ్రహాలు

- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక

సిరిసిల్ల జిల్లా వెలుతురు సెప్టెంబర్ 19:

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గణేశ్ నిమజ్జనోత్సవాలు, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

గణేశ్ నిమజ్జనానికి తక్షణమే నీళ్లు వదలాలి

రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ విగ్రహాల నిమజ్జనోత్సవాలకు నీటి సమస్య తీవ్రంగా ఉంది. కాలువలు, చెరువులు ఎండిపోయాయి. ఎస్సారెస్పీ పరిధిలోని కాలువల్లోనూ నీళ్లు లేవు.ఈ విషయాన్ని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, సీఎం వెంటనే జోక్యం చేసుకుని తక్షణమే కాలువలకు నీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. హిందూ పండుగలను చులకనగా చూస్తే ఊరుకునేది లేదు. కాలువలకు నీళ్లు వదలకపోతే వినాయక విగ్రహాలను రోడ్లపై ఉంచాల్సి వస్తుంది. తద్వారా శాంతి భద్రతల సమస్య తలెత్తే ప్రమాదం ఉంది. పరిస్థితి చేయి దాటక ముందే నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సీఎం స్థాయిలో రివ్యూ చేసి అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. రేవంత్, కేటీఆర్ మధ్య లోపాయికారీ ఒప్పందం బీఆర్ఎస్ లక్ష కోట్ల భూదోపిడీ చేసిందని తేల్చడానికి మూడేళ్లు పట్టిందా? సీఎం స్థాయి వ్యక్తి తలుచుకుంటే కేవలం 3 గంటల్లో అన్ని ఆధారాలు బయటపెట్టవచ్చు. కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉంది. రేవంత్ రెడ్డి, కేటీఆర్ దోస్తులు కాబట్టే భూదోపిడీపై టైమ్ పాస్ రాజకీయాలు చేస్తున్నారు. ఏఐసీసీకి ఈఎంఐ కట్టడానికి సీఎం భూదోపిడీని అడ్డుపెట్టుకుని బేరసారాలు ఆడుతున్నారు. ప్రజల దృష్టి మళ్లించడానికి రెండు పార్టీలు చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు.

భూదోపిడీపై ఆధారాలు చూపాలి లేదా క్షమాపణ

చెప్పాలి

సిరిసిల్లలో 8 వేల ఎకరాలను బీఆర్ఎస్ కబ్జా చేసిందనడానికి ఆధారాలు చూపాలని సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే మేమే ఆ భూములను రక్షించి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు.దమ్ముంటే బీఆర్ఎస్ నేతల రూ.లక్ష కోట్ల భూదోపిడీకి సంబంధించి పూర్తి డాక్యుమెంట్లన్నీ బయటపెట్టాలని, లేనిపక్షంలో తప్పు చేశామని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.6 గ్యారంటీలు, తెలంగాణ అభివృద్ధిపై చర్చ లేకుండా అసెంబ్లీలో రాజకీయ డ్రామాలాడుతున్నారని, సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత వచ్చిందని ఎద్దేవా చేశారు.

నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా జరగాలి

మహారాష్ట్ర తర్వాత అత్యంత అంగరంగ వైభవంగా నిమజ్జన ఉత్సవాలు జరిగేది తెలంగాణలోనేనని బండి సంజయ్ పేర్కొన్నారు.చిన్నాపెద్దా తేడా లేకుండా భక్తియుత వాతావరణంలో ప్రజలంతా నిమజ్జన ఉత్సవాల్లో పాల్గొనాలని, తప్పుడు ప్రచారాలను నమ్మకుండా అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు.

భారీ వర్షాలు, గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఏర్పాట్లపై సీఎస్ సంజయ్ జాజు సమీక్ష

- కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 19:

రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం సాయంత్రం బంజారాహిల్స్‌లోని టీ-జీఐసీసీసీ (కమాండ్ కంట్రోల్ సెంటర్)కు వెళ్లి రాష్ట్రంలో, ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో నెలకొన్న పరిస్థితులను సమీక్షించారు.భారీ వర్షాలతో పాటు నగరంలో జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రకు చేపట్టిన ఏర్పాట్లను కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పరిశీలించారు. గణేష్ శోభాయాత్ర ప్రారంభమయ్యే బాలాపూర్‌తో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన శోభాయాత్ర మార్గాల్లో రహదారుల పరిస్థితి, రోడ్ల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, నీరు నిలిచే ప్రాంతాల్లో చేపట్టిన చర్యలు తదితర ఏర్పాట్లను సీఎస్ పరిశీలించారు.టీ-జీఐసీసీసీ ఇన్‌చార్జ్ అధికారి కమల్ హాసన్ రెడ్డి సీఎస్‌కు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా జరుగుతున్న రియల్‌టైమ్ పర్యవేక్షణ, వివిధ ప్రాంతాల్లో పరిస్థితులపై అందుతున్న సమాచారం, శోభాయాత్ర మార్గాల్లో చేపట్టిన నిఘా ఏర్పాట్లను వివరించారు.శోభాయాత్ర మార్గాల్లో CCTV కెమెరాల ద్వారా చేపడుతున్న నిఘా, పర్యవేక్షణ ఏర్పాట్లను కూడా సీఎస్ పరిశీలించారు. కీలకమైన ప్రాంతాలు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలు, శోభాయాత్ర మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో CCTV నిఘాను మరింత పటిష్టం చేయాలని అధికారులను ఆదేశించారు.భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, నీరు నిలిచే ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చోట్ల వెంటనే నీటిని తొలగించే చర్యలు చేపట్టాలని సీఎస్ సూచించారు. దెబ్బతిన్న రోడ్లకు అవసరమైన మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాల కారణంగా శోభాయాత్రకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గణేష్ శోభాయాత్ర సందర్భంగా భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నిర్వహణ, విద్యుత్, వైద్య, అత్యవసర సేవలను సమన్వయంతో అందుబాటులో ఉంచాలని సీఎస్ సూచించారు.కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిస్థితులను రియల్‌టైమ్‌లో నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా అత్యవసర పరిస్థితి తలెత్తిన వెంటనే సంబంధిత శాఖల అధికారులు స్పందించేలా సమన్వయం చేసుకోవాలని సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు.భారీ వర్షాలు, గణేష్ నిమజ్జన శోభాయాత్ర నేపథ్యంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన అన్ని ముందస్తు చర్యలను తీసుకోవాలని సీఎస్ స్పష్టం చేశారు.

ఉడాన్' ద్వారా యువతకు సాంకేతిక నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు

- టాస్క్ (TASK) — డెల్ టెక్నాలజీస్ ఒప్పందం
- 5,500 మంది విద్యార్థులకు శిక్షణ 25 శిక్షణా కేంద్రాలు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

తెలంగాణ యువతను నూతన సాంకేతిక రంగాల్లో తీర్చిదిద్ది, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK), ప్రముఖ దిగ్గజ సంస్థ 'డెల్ టెక్నాలజీస్' చేతులు కలిపాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలో 'ఉడాన్' (uDaan) కార్యక్రమాన్ని అమలు చేయడానికి ఇరు వర్గాలు ఒప్పందం (MoU) కుదుర్చుకున్నాయి.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నాయకత్వంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ అవగాహన ఒప్పందం ఖరారైంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ రంగానికి చెందిన ఉన్నతాధికారులు, టాస్క్ ప్రతినిధులు, డెల్ టెక్నాలజీస్ బాధ్యులు భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 5,500 మంది విద్యార్థులకు శిక్షణ

ఉడాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసే 25 శిక్షణా కేంద్రాల ద్వారా 5,500 మంది విద్యార్థులకు 3 నెలల పాటు ప్రత్యేకానుభవంతో కూడిన శిక్షణ ఇవ్వనున్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), క్లౌడ్ కంప్యూటింగ్, ఎలక్ట్రానిక్స్ మాన్యు ఫ్యాక్చరింగ్, నూతన సాంకేతికతలు, డిజిటల్ నైపుణ్యాలతో పాటు పారిశ్రామిక అవగాహన, ఉద్యోగార్హత ప్రతిభ పెంచేలా ఈ శిక్షణ సాగనుంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన

యువతకు సైతం నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

- చదువు నుంచి పరిశ్రమ వైపు.. నైపుణ్యం నుంచి ఉపాధి వైపు!
- కేవలం శిక్షణ ఇవ్వడమే కాకుండా సమగ్రమైన ఒక సత్ఫలితాన్ని సాధించడమే ఉడాన్ ముఖ్య ఉద్దేశం:

విద్య → నైపుణ్య శిక్షణ → పారిశ్రామిక అవగాహన → ఉపాధి / అప్రెంటిస్‌షిప్ / పారిశ్రామికవేత్తగా రాణించడం డిగ్రీలు పూర్తయ్యే వరకు వేచి చూడకుండా, చదువుకుంటున్న సమయంలోనే పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టు నైపుణ్యాలు పెంపొందించడం ద్వారా యువతకు ఉద్యోగాలు, అప్రెంటిస్‌షిప్‌లు లేదా స్వయం ఉపాధి దిశగా మార్గం సుగమం చేయడం ఈ ఉడాన్ ప్రధాన లక్ష్యం.

ఐఐటీ ఢిల్లీ కరికులమ్.. డెల్ టెక్నాలజీస్ సాంకేతిక సహకారం

ఐఐటీ ఢిల్లీ రూపొందించిన పాఠ్యాంశాల (Curriculum) ఆధారంగా, డెల్ టెక్నాలజీస్ సాంకేతిక సహకారంతో ఈ శిక్షణ సాగుతుంది. జాతీయ స్థాయిలో డెల్ టెక్నాలజీస్, ఎఫ్.ఐ.టి.టి (FITT)—ఐఐటీ ఢిల్లీ, లెర్నింగ్

లింక్స్ ఫౌండేషన్, జనరేషన్ ఇండియా ఫౌండేషన్‌లు కలిసి ఉడాన్ ద్వారా యువతకు భవిష్యత్ సాంకేతిక నైపుణ్యాలను అందిస్తున్నాయి.రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు చొరవ, మార్గదర్శకత్వంతో ముందుకు సాగుతున్న ఈ బృహత్ కార్యక్రమం.. మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువత సరికొత్త టెక్నాలజీలపై పట్టు సాధించేందుకు అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది.కేవలం శిక్షణ సంఖ్యకే పరిమితం కాకుండా, యువతకు స్పష్టమైన ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సమర్థవంతమైన స్కిల్లింగ్ వ్యవస్థను నిర్మించాలనే టాస్క్ లక్ష్యానికి ఈ భాగస్వామ్యం మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఈ సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి (IAS), స్టేట్ కౌన్సిల్ సెక్రటరీ రామ్, టాస్క్ సీఈఓ నితిన్ కుమార్ రెడ్డి, సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ సీఓఓ నిఖిల్, డెల్ టెక్నాలజీస్ గవర్నమెంట్ సీనియర్ అకౌంట్ మేనేజర్ కె. కృష్ణ కిషోర్, డెల్ టెక్నాలజీస్ ఏపీజేసీ రీజినల్ సీఐఓ & హైదరాబాద్ సైట్ డైరెక్టర్ రమేష్ జంపుల తదితరులు పాల్గొన్నారు. "నైపుణ్యాల నుంచి అవకాశాల వైపు — రేపటి సాంకేతిక ప్రపంచానికి, ఉపాధి సవాళ్లకు తెలంగాణ యువతను సంపూర్ణంగా సిద్ధం చేయడమే టాస్క్–డెల్ 'ఉడాన్' ముఖ్య ఉద్దేశం."

గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

ఈ సమీక్షలో స్పెషల్ సీఎస్ దాన కిశోర్, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ శృతి ఓఝా, పంచాయతీరాజ్ ఈఎన్సీ జగదీష్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సమీక్ష సందర్భంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ భవన నిర్మాణ పనుల పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు.

9,745 గ్రామ సమైక్య భవనాలు మంజూరు

రాష్ట్రంలో మొత్తం 9,745 గ్రామ సమైక్య భవనాలు మంజూరు కాగా, ఇప్పటివరకు 534 భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మరో 6,141 భవనాల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని, 3,070 భవనాల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కావాల్సి ఉందని మంత్రికి వివరించారు.పనులు ప్రారంభం కాని భవనాలకు సంబంధించి కారణాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను శాఖల మధ్య సమన్వయంతో పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

3,906 గ్రామపంచాయతీ భవనాలకు మంజూరు

రాష్ట్రంలో 3,906 గ్రామపంచాయతీ భవనాలు మంజూరు కాగా, ఇప్పటికే 444 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మిగిలిన 3,444 భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు.గ్రామపంచాయతీ భవనాలు గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనకు కీలకమైన మౌలిక వసతులని పేర్కొన్న మంత్రి, నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

అంగన్వాడీ భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

అంగన్వాడీ భవనాల నిర్మాణంపై మంత్రి సీతక్క ప్రత్యేకంగా సమీక్షించారు. రాష్ట్రంలో 2,313 అంగన్వాడీ భవనాలు మంజూరు కాగా, ఇప్పటివరకు 200 భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మిగిలిన 2,113 భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు.అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్నందున వాటి నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ భవనాల నిర్మాణం పూర్తి చేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని రకాల నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

ఎంపీ లాడ్స్ నిధులను వినియోగించుకునేలా చర్యలు

అంగన్వాడీ భవనాల నిర్మాణానికి అదనపు నిధులను సమీకరించేందుకు ఎంపీ లాడ్స్ నిధులను కూడా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నిర్ణయించారు. ఇందుకోసం రాష్ట్రంలోని ఎంపీలకు తానే లేఖలు రాయనున్నట్లు తెలిపారు.చిన్నారుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంగన్వాడీ భవనాల నిర్మాణానికి ఎంపీ లాడ్స్ నుంచి కనీసం రూ.1 కోటి చొప్పున కేటాయించేలా ఎంపీలను కోరుతూ లేఖలు రాయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.అలాగే అంగన్వాడీ భవనాల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం నుంచి రూ.8 లక్షల వరకు వినియోగించుకునే అవకాశం ఉందని, మిగిలిన రూ.4 లక్షల కోసం అందుబాటులో ఉన్న ఇతర నిధులను వినియోగించాలని కలెక్టర్లను మంత్రి కోరారు.

శాఖల మధ్య సమన్వయం పెంచాలి

గ్రామీణ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్లతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.నిధులు, స్థలం, అనుమతులు, సాంకేతిక అంశాలు తదితర కారణాలతో పనులు ఆలస్యం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని సూచించారు.

ప్రతి నెలా పనుల పురోగతిపై సమీక్ష

నిర్మాణ పనుల పురోగతిని ఇకపై క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. ప్రతి నెలా నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తానని స్పష్టం చేశారు.మంజూరైన పనుల్లో ఏవి పూర్తయ్యాయి, ఏవి పురోగతిలో ఉన్నాయి, ఇంకా ప్రారంభం కాని పనులు ఎందుకు ప్రారంభం కాలేదు అనే అంశాలపై ప్రతి సమీక్షలో వివరాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

హ్యామ్ విధానంలో రోడ్ల పనులు దసరాలోపు ప్రారంభించాలి

గ్రామీణ ప్రాంతాల్లో రహదారి మౌలిక వసతుల అభివృద్ధిపై కూడా మంత్రి సీతక్క సమీక్షించారు. హ్యామ్ విధానంలో చేపట్టనున్న రోడ్ల నిర్మాణ పనులను దసరాలోపు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.ప్యాకేజీల వారీగా రోడ్ల నిర్మాణ పనుల పురోగతి, కాంట్రాక్ట్ కంపెనీల సన్నద్ధత, అవసరమైన ఏర్పాట్లపై మంత్రి అధికారులతో చర్చించారు. సంబంధిత కాంట్రాక్ట్ కంపెనీలు పనులు ప్రారంభించేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, మంజూరైన పనులు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో వేగంగా అమలు కావాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన భవనాలు, మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

22ఎ సమస్యలకు త్వరలో ముగింపు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని 44 కాలనీల్లో ఇళ్ల క్రమబద్ధీకరణకు సంబంధించి సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ధృవ పత్రాలను సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ఇతర ప్రజాప్రతినిధులతో కలసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆలోచనల మేరకు ఈ క్యూర్ ప్రాంతాన్ని ప్రపంచంలోనే నెంబర్ 1 ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు సమస్యల పరిష్కారానికి గాను ఆధార్ వలే భూధార్ కార్డులు ఇస్తామని, ఈ క్యూర్ ప్రాంతంలో కూడా ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. ప్రతిపక్షాల ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వలేమని తమకు ప్రజాసేవే ముఖ్యమని అన్నారు. ఇటీవల శాసనసభలో భూ సమస్యలపై సుదీర్ఘంగా చెప్పామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలు, 12 అంశాల మేరకు ఈ సరూర్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న 64 కాలనీల్లోని 44 కాలనీల సమస్యను పరిష్కరించామని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గ ప్రజలకు 118 జీఓ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీని ఈరోజు నిలబెట్టుకున్నామన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ పార్టీవారు ప్రాతినిధ్యం వహిస్తున్నా తాము బేషజాలకు పోకుండా ఇక్కడి 44 కాలనీల సమస్యలపై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం నుంచి నిషేధిత ఉత్తర్వులున్నా ఇప్పుడు వాటిని నెలరోజులలోగా పరిష్కరించి ఇళ్లను రెగ్యులరైజ్ చేస్తామని, ఎవరి ఇళ్లుకూల్చదని స్పష్టం చేశారు. జీవో 118 సహకారంతో మేడ్చల్ , రంగారెడ్డి జిల్లాలోని మరికొంత మందికి కూడా నెలలోగా సమస్య పరిష్కరిస్తామని ప్రకటించారు. ఈ ప్రాంత కాలనీలు చాలా కాలం నుంచి 22ఎలో ఉన్నాయని వివరిస్తూ 22ఎ కు సంబంధించి త్వరలో ఈ ప్రభుత్వం తీపి కబురు చెప్పనుందని తెలిపారు. 22ఎ అనేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి అమలులో ఉందని, దీనిని పరిశీలించుకో వచ్చునన్నారు. అయితే కొంతమంది దీనిని అసరాగా చేసుకొని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మరో వారం రోజుల్లో సమస్య పరిష్కరించే విధంగా ప్రభుత్వ ఆదేశాలు రానున్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ సమస్య, దరఖాస్తు చేసుకోని వారి సమస్యను పరిష్కరించేందుకు ఈ వేదికగా ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు త్వరలో ఈ మేరకు శుభవార్త చెబుతారని ప్రకటించారు. సింగరేణి ప్రాంతంలో ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన జీవో 76 ను అమలు చేయబోతున్నామని దీనికోసం ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. మరో 45 రోజుల్లో పూర్తిస్థాయిలో భూసమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎల్. బి. నగర్, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు డి .సుధీర్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎల్. బి. నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మధు యాష్కీ గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో వికలాంగుల విభాగం ఏర్పాటు చేయాలి

- కేటీఆర్‌కు విజ్ఞప్తి చేసిన గిద్దె రాజేష్

మునగాల, వెలుతురు సెప్టెంబర్ 19:

బీఆర్ఎస్ పార్టీలో ప్రత్యేకంగా వికలాంగుల విభాగాన్ని ఏర్పాటు చేసి, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు విజ్ఞప్తి చేసినట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు.శనివారం మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెంలో మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో అత్యంత వెనుకబడిన, అణగారిన వర్గంగా వికలాంగులు మిగిలిపోయారని, వారికి రాజకీయ ప్రాతినిధ్యం, నిర్ణయాత్మక పాత్ర కల్పించాల్సిన అవసరం ఉంద న్నారు.వికలాంగులను కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం చేయకుండా రాజకీయ రంగంలోనూ అవకాశాలు కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు తమ పార్టీ నిర్మాణంలో వికలాంగుల విభాగాలను ఏర్పాటు చేసి, పార్టీ పదవుల్లో వారికి సముచిత స్థానం

కల్పించాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ దేశానికే ఆదర్శంగా నిలిచేలా 21 రకాల వికలాంగులకు పార్టీ నిర్మాణంలో ప్రాధాన్యత ఇవ్వాలని కేటీఆర్‌ను కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వాటి సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి వికలాంగుల సమాజానికి అండగా నిలవాలని కేటీఆర్‌కు విజ్ఞప్తి చేసినట్లు గిద్దె రాజేష్ తెలిపారు.

గణనాథుని సన్నిధిలో సేవా స్ఫూర్తి.. భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి సెప్టెంబర్ 19 వెలుతురు:

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాలకృష్ణ నగర్, సాయిబాబా నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ కాలనీల్లో కొలువుదీరిన గణనాథుని మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయా ప్రాంతాల్లోని గణనాథుని మండపాలను సందర్శించిన ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులతో కలిసి పాల్గొన్న రాజేశ్వరరావు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా గణేశ్ నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్న మండప నిర్వాహకులను ఆయన అభినందించారు. అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని రాజేశ్వరరావు



పేర్కొన్నారు. భక్తి, సేవ, సామాజిక ఐక్యతకు గణేశ్ ఉత్సవాలు వేదికగా నిలుస్తున్నాయని అన్నారు. తమ ఆహ్వానాన్ని స్వీకరించి మండపాలను సందర్శించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించినందుకు మండప నిర్వాహకులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక భక్తులు, యువత, మండప నిర్వాహ కులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామకృష్ణ వీధిలో ఘనంగా గణేశ్ ఉత్సవాలు.. భక్తులకు అన్నప్రసాదం

కూకట్ పల్లి సెప్టెంబర్ 19 వెలుతురు:

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వీధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్. చంద్రకాంతరావు హాజరై అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని అందజేశారు. అనంతరం పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు తాండవ కృష్ణ, సంజీవరెడ్డి, డాక్టర్ వంశీ, నరసింహారావు, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, కార్యదర్శి రామచంద్రరావుతో పాటు శ్రీధర్, లక్ష్మీనారాయణ, సుధాకర్, వెంకటేశ్వరరావు, చంగల్ రెడ్డి, గ్రానైట్ సూర్యనారాయణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురంధర్ రెడ్డి మాట్లాడుతూ అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన భక్తులు, మహిళలు, యూత్ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గణేష్

యూత్ కమిటీ సభ్యులు నందు, అశ్విత్, భార్గవ్, రిత్విక్, రోహిత్, సాయి తదితరులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు.

విద్యాభివృద్ధికి దివీస్ సహకారం

సంస్థాన్ నారాయణపురం వెలుతురు సెప్టెంబర్ 19:

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి దివిస్ లేబరేటరీస్ అందిస్తున్న సహాయం అభినందనీయమని సంస్థాన్ నారాయణపురం మండలం వాయిల్లపల్లి సర్పంచి అయితరాజు సరళ తెలిపారు. ఆ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో దివీస్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి సరళ మాట్లాడుతూ, దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని కోరారు. ఉత్తమ విద్యతోనే విద్యార్థుల జీవితం బాగుపడుతుందని తెలిపారు. డాక్టర్ జయంత్ కుమార్, డాక్టర్ నరేష్ ల ఆధ్వర్యంలో 144 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఔషధాలు బలవర్ధక టానికులు సర్పంచి చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులకు రూ ఒక లక్ష 16 వేల 334 విలువైన 3033 నోట్ బుక్స్ ను విద్యార్థులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి, దివిస్ ప్రతినిధి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీఆర్ భూకబ్జాల లెక్కల్లాగే ఇబ్రహీంపట్నంలో దోపిడి బయట పెడతాం

- బీఆర్ఎస్ వారు కబ్జా చేసిన ప్రతీ గుంటనూ పేదలకు పంచుతాం
- అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక బట్టకాల్చి మీదేసేలా కొందరు తీరుతెచ్చిన నిధులపై అంబేద్కర్ చౌరస్తాలో మానాయకులతో చర్చకు రండి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 19:

ఇబ్రహీంపట్నంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఏవిధంగా కేసీఆర్ కుటుంబం చేసిన భూకబ్జా లెక్కలు బయటపెట్టారో అదే మాదిరిగా ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ నేతలు చేసిన భూదోపిడిని బయటికి తీస్తామని అని అ న్నారు భూకబ్జాల విషయంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన ఎమ్మెల్యే ఇప్పటికే చాలాచోట్ల కబ్జాకు గురైన భూములను గుర్తించినట్లు చెప్పారు అసలైన వారు వారి అనుచరులు ఆక్రమించిన మిగతా భూముల వివరాలు బయటపెడతామని చెప్పారు బీఆర్ఎస్ నాయకులు పదేళ్లలో ఆక్రమించిన ప్రతీగుంటనూ పేదప్రజలకు పంచనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు నియో జకవర్గానికి వస్తున్న నిధులు జరుగుతున్న అభివృద్ధిని చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని మ ల్‌రెడ్డిమండిపడ్డారు బట్టకాల్చి మీదేసేతీరుగా ప్రవరిస్తున్నా ప్రజలకోసం ఓపికతో ఉంటున్నట్లు చెప్పారు రెండున్నరేళ్లలో తమఅభివృద్ధి పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అభివృద్ధిపై అంబే ద్కర్ చౌరస్తాలో తమ పార్టీనేతలతో చర్చకురావాలని సూచించారు ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టు కోవటమే అంతిమ లక్ష్యంగా ఆయన చెప్పారు కార్యక్రమంలో ఇబ్రహీంప ట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి ఉప్పరగూడ సహకార సంఘం చైర్మన్ ఏదుళ్ళ పాండురంగారెడ్డి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పా ర్టీ నాయకులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, కమిషనర్ యోగేష్

- మూసి నది వంతెన వద్ద ఏర్పాట్లు పూర్తి
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

శంకరపల్లి, వెలుతురు సెప్టెంబర్ 19 :

శంకరపల్లి లోని మూసి నది వంతెన వద్ద గణేష్ నిమజ్జనానికి మున్సిపల్ యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది. శనివారం నిమజ్జన ప్రాంతాన్ని శంకరపల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ యోగేష్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భద్రత, పారిశుధ్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, తాగునీటి సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన నిఘా, లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.పారిశుధ్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దిగుబడిపైనే దిగులు.!

- వర్షాలపైనే రైతుల ఆశలు

మల్హార్ రావు వెలుతురు సెప్టెంబర్ 19:

పత్తి ధర మార్కెట్లో క్వింటాలుకు రూ.4,500 ఉంది. నుంచి 4వేల ధర పలుకుతుంది.ఈ లెక్కన ఓపెన్ మార్కెట్లో క్వింటాలు పత్తి ధర రూ.9వేలుగా కొనసాగుతుందని మార్కెట్ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మండలంలో ఆశించిన పూత లేని పత్తి చేను పత్తి ధర ఆశాజనకంగా ఉన్నా ప్రస్తుతం మార్కెట్లో రేటు మురిపిస్తోంది.మండలంలో 3600 ఎకరాల్లో పత్తి సాగు చేశారు.

వర్షాలపైనే రైతుల ఆశలు..

పత్తి దిగుబడిపై రైతుల్లో అనిశ్చితి కనిపిస్తుంది. ఎల్నినో కారణంగా మండలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడం,మొక్కలు ఆశించిన స్థాయిలో పెరగకపోవడంతో రైతుల్లో దిగాలు కనిపిస్తోంది.పూత, కాత కూడా సరిగా రాకపోవడంతో ఆవేదన వ్యక్తమవుతుంది. సాధారణంగా ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. వర్షా భావం పరిస్థితులు కొనసాగితే అందులో సగం కూడా వస్తుందో.. లేదోనని ఆందోళన రైతుల్లో లేక పోలేదు.అయితే ఓపెన్ మార్కెట్లో ప్రస్తుతం మద్దతు ధర మించి పత్తికి రేటు పలుకుతుండడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.కొంత దిగుబడి తగ్గినా ధరల కారణంగా ఆ వ్యత్యాసాన్ని పూరించుకోవచ్చని భావిస్తున్నారు. అయితే సీజన్ ప్రారంభమయ్యే నాటికి పరిస్థితులు ఎలా ఉం టాయనేది ఇప్పుడే చెప్పలేం తున్నారు.ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో పత్తి బేల్స్, సీడ్కు మంచి డిమాండ్ ఉండడంతో ధర అనుకూ లంగా ఉంది. పత్తి కొనుగోళ్ల సీజన్ మండలంలో అక్టోబర్ లో మొదలయ్యే పరిస్థితి ఉంది. అప్పటివరకు ఇలాగే ఉంటుందా.. డిమాండ్ కొనసాగుతుందా.అలా కాకుండా ఆ ధరలు పడిపోతే ఇక్కడ ఓపెన్ మార్కెట్లో పరిస్థితి తారుమారు అవు తుందా.అనే సందిగ్ధం రైతుల్లో లేకపోలేదు.

గణనాథుని చెంత బండి రమేష్.. కూకట్‌పల్లిలో భక్తి వైభవం

కూకట్ పల్లి సెప్టెంబర్ 19 వెలుతురు:

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంత్ నగర్, కేపీహెచ్‌బీ 4వ ఫేజ్, కైతలాపూర్, రాఘవేంద్ర నగర్, ఆంజనేయ నగర్, మూసాపేట్ ప్రాంతాల్లోని గణేష్ మండపాలను సందర్శించిన బండి రమేష్ గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి: రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి సెప్టెంబర్ 19 వెలుతురు:

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో కొలువుదీరిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా రోజా దేవి రంగారావు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, మండపాల నిర్వాహకులు, భక్తులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులను తప్పనిసరిగా అమలు చేయాలి

రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 19:

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు అధికంగా ఉన్న (Surplus) పాఠశాలల నుంచి ఉపాధ్యాయుల కొరత ఉన్న (Deficit) పాఠశాలలకు వర్క్ అడ్జస్ట్‌మెంట్ కింద ఉపాధ్యాయులను కేటాయించడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.వర్క్ అడ్జస్ట్‌మెంట్ కింద కేటాయించిన ఉపాధ్యాయులను సంబంధిత పాఠశాలల నుంచి విధుల నుంచి రిలీవ్ చేసి, కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అయితే, ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయకుండా కేటాయించిన ఉపాధ్యాయులను విధుల నుంచి రిలీవ్ చేయని 83 మంది ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాలను ఎలాంటి సముచిత కారణం లేకుండా ఉల్లంఘించినట్లు తేలితే, సంబంధిత అధికారులపై నిబంధనల ప్రకారం తదుపరి విభాగీయ చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి స్పష్టం చేశారు.పాఠశాలల్లో విద్యాబోధనకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ఉపాధ్యాయుల అందుబాటును సమతుల్యం చేయడం, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

"కులమతాలకు అతీతంగా గణనాథుని సేవ.. అల్విన్ కాలనీలో భక్తి వైభవం: జిల్లా గణేష్ నేత

కూకట్ పల్లి సెప్టెంబర్ 19 వెలుతురు:

గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత సందర్శించారు. మహంకాళి నగర్, జయశంకర్ కాలనీ, పీజేఆర్ నగర్, పంచమి కాలనీ, అల్విన్ కాలనీ, తులసి నగర్ తదితర ప్రాంతాల్లోని మండపాల్లో కొలువుదీరిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వివిధ వినాయక మండపాల నిర్వాహకులు తనను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రతి కాలనీలో కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా ఉత్సవాలను నిర్వహించడం, అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని అన్నారు.



గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్న కాలనీ కమిటీ సభ్యులు, వినాయక మండపాల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాల్లో నాగభూషణం, యాదగిరి, లాలం అరుణ్, సందీప్, శ్రీనివాస్, కిట్టు తదితరులతో పాటు కాలనీ కమిటీ సభ్యులు, వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం పేదలు దానిని సద్వినియోగం చేసుకోవాలి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

మంచాల వెలుతురు సెప్టెంబర్ 19:

మంచాల మండలం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఇబ్రహీంప ట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకుడు కొంగర విష్ణు వ ర్ధన్ రెడ్డి సందర్భంగా మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని పేదలం దరూ దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు మంచాల మండలం చీదేడు గ్రామానికి చెందిన ఐతరాజు ముత్యాలు గతకొన్నిరోజుల క్రితం అనారోగ్యం తో ప్రవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని డిసిసి అధికార ప్రతినిధి బైరిక రమాకాంత్ రెడ్డిని సంప్రదించగా వారు ఇబ్రహీంప ట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ 38000 మంజూరు అయ్యాయి ఆచెక్కును శనివారం రోజున తన నివాసంలో ఎమ్మెల్యే మల్ రెడ్డిరంగా రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీం పట్నం నియోజకవర్గం నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి లబ్దిదారునికి అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత్ లోతు శ్రీ నివాస్ నాయక్ మార సురేష్ చేతళ్ళ సతీష్ ఓరుగంటి లింగంగౌడ్ ముత్యాల ఐలయ్య యాదవ్ పాల్గొన్నారు.

దానం నాగేందర్‌పై హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యానికి బలమైన సందేశం

- పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలను ఎదుర్కోవాలి
- బీజేపీ

మోత్కూర్, సెప్టెంబర్ 19, వెలుతురు :

దానం నాగేందర్ అనర్హతపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజల తీర్పు ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పిందని అన్నారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ అనంతరం కాంగ్రెస్‌లో చేరి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై దాఖలైన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లలో హైకోర్టు తీర్పు వెలువరించింది.స్పీకర్ నిర్ణయాన్ని పక్కనపెట్టి దానం నాగేందర్‌ను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటిస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం, ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానాన్ని ఖాళీగా ప్రకటించడం ఈ కేసులో కీలక పరిణామమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.ప్రజల ఓట్లతో ఒక పార్టీ గుర్తుపై గెలిచి, అనంతరం మరో పార్టీ తరఫున రాజకీయ ప్రయాణం కొనసాగించడం ప్రజా తీర్పు పట్ల ప్రశ్నలను లేవనెత్తుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజల నుంచి పొందిన అధికారానికి ప్రజల ముందే మళ్లీ ప్రజా తీర్పు కోరడం రాజకీయంగా పారదర్శకమైన విధానం అని బీజేపీ నాయకులు అన్నారు.కాంగ్రెస్‌లో చేరిన మిగిలిన ఎమ్మెల్యేల విషయంలోనూ రాజ్యాంగబద్ధమైన ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, ప్రజలకు స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి, తిరిగి ప్రజల తీర్పును కోరాలని బీజేపీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు లెల్లెల బాల నరసయ్య గుంటి సతీష్ ,నాయకులు కడమంచి సైదులు,ముక్కామల గణేష్ తదితరులు ఉన్నారు.

యూపిఐ డిజిటల్ చెల్లింపులపై చార్జీలు ఉపసంహరించుకోవాలి

- సామాన్యులపై ఆర్థిక భారం మొపొద్దు
- సిపిఎం

మోత్కూర్, సెప్టెంబర్ 19,వెలుతురు :

కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూ 2000/ వేలు దాటిన యూపిఐ డిజిటల్ చెల్లింపులపై విధిస్తున్న అదనపు చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.... యూపిఐ చెల్లింపులపై అదనపు చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నోట్ల రద్దు సమయంలో ప్రజలను డిజిటల్ చెల్లిపుల వైపు మల్లించిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు అదే డిజిటల్ చెల్లింపులపై రుసుముల పేరుతో ప్రజలపై భారం మోపడం సరికాదని అన్నారు. సామాన్యుడికి భారం తగ్గించడానికే ఒకే దేశం, ఒకే పన్ను అంటూ నమ్మబలికిన మోడీ సర్కార్ జిఎస్టి పేరుతో ప్రజలపై బారాలు వేశారని, డిజిటల్ ఇండియా లక్ష్యంగా చూపి, యూపిఐ ఉచ్చితం – చెల్లింపులపై ఏలాంటి భారం ఉండదంటూ ప్రజలకు అలవాటు చేసి, ఇప్పుడు చార్జీల పేరుతో బారాలు మొపేందుకు రంగం సిద్ధం చేసిందని విమర్శించారు. రూ 2000 లు పైబడిన డిజిటల్ చెల్లింపులపై చార్జిల పేరుతో సామాన్యులనుండి రుసుములు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల ఆస్తులు పెరుగుతున్నాయని, పేదలు మరింత నిరుపేదలుగా మారుతున్నారని విమర్శించారు. సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక బారాన్ని తగ్గించెందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

వినియోగదారుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు వినతి

మోత్కూర్, సెప్టెంబర్ 19,వెలుతురు :

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మోత్కూర్ వినియోగదారుల సంక్షేమ సంఘం పక్షాన ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పోచం సోమయ్య మున్సిపల్ అధ్యక్షులు మహ్మద్ రఫీ మున్సిపల్ కమిషనర్ జి నర్సయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం కమిషనర్ గారితో మాట్లాడుతూ మోత్కూర్ మున్సిపల్ పరిధిలో పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన మాంసం కోసం వెటర్నరీ డాక్టర్ సర్టిఫై చేసిన తర్వాతనే జంతువులను కోయాలని. కొంతమంది వ్యాపారస్తులు లాభపేక్షతతో నాణ్యతలేని రోగాల బారిన పడ్డ జంతువులను కోసి వినియోగదారులకు అనారోగ్యానికి గురి చేస్తున్నారని ఆరోపించారు తక్షణమే మున్సిపల్ ఆధ్వర్యంలో వెటర్నరీ డాక్టర్ తో సర్టిఫై చేయుటకు తగిన ఏర్పాట్లు చేయాలని . మున్సిపల్ పరిధిలో కాపలలేని మేకలు పందులు, కుక్కలను కట్టడి చేయుటకు వాటి యజమానులకు నోటీసులు పంపి వాటివల్ల వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ గారిని కోరడం జరిగింది. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పసల ప్రతాప్, ప్రధాన కార్యదర్శిలు నిలిగొండ సైదులు, చొల్లేటి సోమేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

- గోడపత్రికలను ఆవిష్కరించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు.

మోత్కూర్, సెప్టెంబర్ 19,వెలుతురు :

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కోరుతూ పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ నాయకులు గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మోత్కూర్ మండల కార్యదర్శి జిట్టా గౌతం మాట్లాడుతూ, ఈ నెల 28, 29, 30 తేదీల్లో హనుమకొండ నగరంలో ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో విద్యార్థులను భాగస్వాములుగా చేస్తూ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ ఉద్యమంలోనూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.90 సంవత్సరాలుగా నిరంతరం విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపుతున్న సంఘంగా ఏఐఎస్ఎఫ్ కొనసాగుతోందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు విమర్శించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు, ఈ వేడుకల స్ఫూర్తితో భవిష్యత్తులో విద్యారంగ సమస్యలపై మరింత రెట్టింపు ఉత్సాహంతో పోరాటాలు నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమవరపు వంశీ ,సువ్వి కరుణాకర్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు భోజన వసతి కల్పించడం అభినందనీయం

మునుగోడు,సెప్టెంబర్ 19 (వెలుతురు):

క్రీడాకారులకు భోజన వసతి కల్పించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి మల్లేశం పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి పాఠశాలల క్రీడా పోటీలు రెండో రోజు ఉత్సాహంగా కొనసాగాయి. నియోజకవర్గంలోని వివిధ మండలాల పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా కీర్తిశేషులు ముచ్చపోతుల మారయ్య– రాములమ్మ జ్ఞాపకార్థం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు భోజన వసతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పోటీలకు హాజరైన క్రీడాకారులు, నిర్వాహకులు, సిబ్బందికి భోజన సదుపాయం కల్పించారు.క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేయడం పట్ల పలువురు ముచ్చపోతుల శ్రీనివాస్‌ను అభినందించారు. క్రీడలను ప్రోత్సహించడంతో పాటు క్రీడాకారులకు భోజన వసతి కల్పించడం అభినందనీయమని డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత పేర్కొన్నారు. బహుమతుల ప్రధానోత్సవం లో శాలువాతో సన్మానించారు.

పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గంజ్) భువనగిరి లో ఘనంగా "హిందీ దివస్"

భువనగిరి వెలుతురు సెప్టెంబర్ 19:

జాతీయ భాష హిందీ ప్రాముఖ్యత, నిజ జీవితంలో హిందీ ప్రయోజనం, ఉద్యోగ అవకాశాలు, విద్యార్థులు హిందీ నేర్చుకోవాలనే వారిని ప్రోత్సహించుటకు ప్రతి ఏటా పాఠశాలలో హిందీ దివస్ జరుపుకోవడం జరుగుతోంది ఈ సంవత్సరం కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. ధనంజయ్ గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని హిందీ అధ్యాపకులు డా. అబ్దుల్ ఘని గారు మరియు ఏ. సుధాకర్ గారు సమన్వయంతో చేసిన కార్యక్రమంలో విద్యార్థులు హిందీ పాటలు, నృత్యం, ఉపన్యాసం, పద్యపఠనం చేసారు. ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు హిందీ నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను విభిన్న ఉదాహరణలతో వివరించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, గత సం॥ హిందీలో 10/10 వచ్చిన 4 గురు విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ కే .ప్రభాకర్ గారు, శ్రీ ఎ వి ఎస్ ఎస్ ఆర్ మూర్తి గారు, శ్రీమతి జి.విజయశ్రీ గారు, శ్రీ కే.వెంకటరమణ గారు, శ్రీమతి ఎం. పావని గారు, శ్రీ కే. మల్లేష్, శ్రీమతి ఆర్.ఉమా గారు, శ్రీ డి. రామలింగయ్య గారు , శ్రీ పి. సంతోష్ గారు ,శ్రీ బి. కృష్ణయ్య గారు, శ్రీ సిహెచ్. శ్రవణ్ కుమార్ గారు, శ్రీ ఆర్. రాము గారు, శ్రీమతి ఎం. వాణి గారు, శ్రీ ఏ. మాధవరెడ్డి గారు, శ్రీమతి గాయత్రి గారు, సిబ్బంది బృందం మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో జీవితంలో ముందుకు సాగాలి

- డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత.

మునుగోడు,సెప్టెంబరు 19(వెలుతురు):

క్రీడా స్ఫూర్తితో జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగాలని నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత విద్యార్థులకు సూచించారు. శనివారం మునుగోడులో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పాఠశాలల క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గెలుపోటములు సహజమని,ఓటమిని పాఠంగా తీసుకుని మరింత పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలన్నారు. పేదరికం,పరిస్థితులు విజయానికి అడ్డంకులు కావని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ ఉందని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. క్రీడాకారులకు రెండు రోజులపాటు భోజన వసతి కల్పించిన కాంగ్రెస్ నాయకుడు ముచ్చపోతుల శ్రీనివాస్‌ను సన్మానించారు. అనంతరం విజేతలకు మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి, లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు పాలకూరి నరసింహగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, ఎంఈఓ తల్లమల్ల మల్లేశం,ఎస్‌జీఎఫ్ కన్వీనర్ పల్లేటి చిన్న జంగయ్య, జడ్.పి.హెచ్.ఎస్ ఇంచార్జి హెచ్ఎం కే సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆరెళ్ల సైదులు, ఇటుకులపాటి మధు ప్రసాద్,పీడీలు, పీఈటీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

కలంతోనే కాదు.. రక్తంతోనూ ప్రాణరక్షణ!

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదినం సందర్భంగా బృహత్తర సేవా సంకల్పం
- సెప్టెంబర్ 22న సంగారెడ్డి ఐబీలో భారీ రక్తదాన శిబిరం

ఉదయం 10:30 గంటలకు ప్రారంభం.. ప్రాణదాతలుగా నిలవాలని పిలుపు

- "మన బలం.. మన కలం.. మన రక్తం.. ఒకరి ప్రాణం" నినాదంతో నిర్వహణ

స్ఫూర్తి నినాదం

- "మీరు చేసే ఒక్క రక్తదానం.. ఒక ప్రాణానికి పునర్జన్మ"
- "మన బలం.. మన కలం.. మన రక్తం.. ఒకరి ప్రాణం"

సంగారెడ్డి వెలుతురు సెప్టెంబర్ 19:

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే – ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్, జిల్లా ముఖ్య నేతలు పాల్గొంటున్నారు.ఈ నెల సెప్టెంబర్ 22వ తేదీన సంగారెడ్డి స్థానిక ఐబీ (IB) ప్రాంగణంలో ఈ శిబిరం ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కానుంది. పుట్టినరోజు వేడుకలను కేవలం వ్యక్తిగత కార్యక్రమంగా కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించాలనే సంకల్పంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

రక్తదానమే మహోన్నత సేవ —— నిర్వాహకుల పిలుపు:

అత్యవసర వేళ ప్రాణరక్షణ: అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, రక్తదాన ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.

యువత, జర్నలిస్టులు భాగస్వాములు కావాలి: సంపూర్ణ ఆరోగ్యవంతులైన యువత, పాత్రికేయ మిత్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. పుట్టినరోజు వేడుకలను కేవలం వ్యక్తిగత కార్యక్రమంగా కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించాలనే సంకల్పంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. సామాజిక బాధ్యత: రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు కావచ్చని వివరించారు.

కార్యక్రమ వివరాలు:

కార్యక్రమం: బండారు యాదగిరి జన్మదిన సేవా కార్యక్రమం —— రక్తదాన శిబిరం

తేదీ: సెప్టెంబర్ 22

సమయం: ఉదయం 10:30 గంటల నుండి ప్రారంభం

వేదిక: ప్రభుత్వ ఐబీ (IB), సంగారెడ్డి

విజ్ఞప్తి: రక్తదానం చేయదలచిన వారు సకాలంలో హాజరై ప్రాణదాతలుగా నిలవాలని నిర్వాహక వర్గం కోరింది.

కాశవాడ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస వారోత్సవాలు

మోత్కూర్, సెప్టెంబర్ 19,వెలుతురు :

పోషణ మాస వారోత్సవాలలో భాగంగా శనివారం నాడు మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన కాశవారిగూడెం అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ విటమిన్లు,పోషక విలువలు కలిగిన బాలామృతంను,పాలు, గుడ్లను పిల్లలకు అందించాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు, కాలనీ వాసులు అంగన్వాడి టీచర్ సుమలత, ఆయా పాల్గొన్నారు.

జన్వాడ ఫాంహౌస్ వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

జన్వాడ ఫాంహౌస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. శనివారం కాంగ్రెస్ ఎంపీ,ఎమ్మెల్యేల బృందం జన్వాడ ఫాంహౌస్‌కు వెళ్లింది. ఈ సందర్భంగా ఫాంహౌస్ భూములను ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించింది. ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవని, నాలాపై ఫాంహౌస్‌ను కట్టారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. అక్రమాలను ప్రజలకు తెలియజేయాలనే జన్వాడ ఫాంహౌస్‌కు వచ్చామని తెలిపారు. ఫాంహౌస్‌ను నాలాపై కట్టారని.. దీని నిర్మాణానికి అనుమతులు లేవన్నారు.కేటీఆర్ స్నేహితుడే ప్రదీప్‌రెడ్డి అని.. ఆయనకు ఫాంహౌస్ భూమి ఎలా వచ్చిందని నిలదీశారు. కేటీఆర్ జన్వాడ ఫాంహౌస్‌లో అద్దెకు ఉంటున్నారని ప్రదీప్ చెప్పారని తెలిపారు. పురపాలక మంత్రిగా కేటీఆర్ అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. అక్రమంగా జన్వాడలో ఫాంహౌస్ నిర్మించారని ఆరోపణలు గుప్పించారు. సత్యం రామలింగరాజు భూముల్లో ఫాంహౌస్ నిర్మించారని తెలిపారు. కేటీఆర్ సతీమణి శైలిమ పేరుతో ఇక్కడ భూమి ఉందన్నారు. కేటీఆర్ అత్త పేరుపై కూడా భూములు ఉన్నాయని చెప్పారు. ఈ భూమలన్నీ శతబిష ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవి అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

మండలంలోని అన్ని పాఠశాలలలో ఘనంగా'న్యూట్రిషన్ ఫెయిర్'నిర్వహణ

- విద్యార్థులలో, వారి తల్లిదండ్రులలో పౌష్టికాహారం ప్రాముఖ్యత మరియు ఆరోగ్యం పై అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశం

కొడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 19:

పి ఎం శ్రీ ఎంపీపీ ఎస్ భుజరంపేట్ పాఠశాలలో న్యూట్రిషన్ స్టాళ్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మండల పరిధిలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో విద్యార్థులు రకరకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, మొలకెత్తిన గింజలు మరియు తృణ ధాన్యాలతో కూడిన విభిన్న స్టాళ్లను ఏర్పాటు చేసి పౌష్టికాహార ప్రదర్శన, జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ ప్రతిరోజు ఇంట్లో వండే సాంప్రదాయ పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను పిల్లలు చక్కగా వివరించారు. ఏ ఏ ఆహార పదార్థాలలో ఏ రకమైన విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజాలు, ఐరన్ మరియు కాల్షియం లభిస్తాయో చార్టులు, మోడల్స్ ద్వారా ప్రదర్శించారు. ముఖ్యంగా విద్యార్థినులలో

న్యూట్రిషన్ డే సెలబ్రేషన్స్ జెడ్ పి హెచ్ ఎస్ ముట్రాజ్ పల్లి

రక్తహీనత (ఎనీ మియా) నివారణకు ఎలాంటి సమతుల్య ఆహారం తీసుకోవాలో ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానోపాధ్యాయులు, స్థానిక సర్పంచ్, అంగన్వాడీ టీచర్స్, ఇతర ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ 'ఆరోగ్యమే మహాభాగ్యం'అని మంచి ఆహారపు అలవాట్లే దానికి పునాది అని, అన్నారు. విద్యార్థులు ఎంతో సృజనాత్మ కంగా పోస్టర్లు తయారు చేసి నినాదాలు చేస్తూ ఈ మేళాను ప్రదర్శించారు.

చట్టాలపై అవగాహనతోనే హక్కుల పరిరక్షణ

- విద్యార్థులకు గుడ్ టచ్—బ్యాడ్ టచ్‌పై న్యాయమూర్తుల అవగాహన...
- విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవితాదేవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి దాసరి బ్లెస్సీ ముఖ్య

అతిథులుగా పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. పెద్దలను, తోటి విద్యార్థులను గౌరవించాలని, చదువు తో పాటు సాధారణ చట్టాలపై అవగాహన పెం పొందించుకోవాలని తెలిపారు.బాలికలు, మహిళ ల పట్ల అసభ్యంగా లేదా దురుసుగా ప్రవర్తించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల కు దిశానిర్దేశం చేసే వారని, వారిని గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత పేర్కొన్నారు.అలాగే మోటా ర్ వాహనాల చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం అంశాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఇస్మాయిలప్ప, దామోదర్ రెడ్డి, అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వల్ప వర్షానికే రంజోల్ ప్రధాన రహదారి జలమయం

- శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి....
- బీజేపీ జహీరాబాద్ టౌన్-2 అధ్యక్షుడు రమేష్‌రెడ్డి బసంతపూర్...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

స్వల్ప వర్షానికే సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రంజోల్ ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ జహీరాబాద్ టౌన్–2 అధ్యక్షుడు రమేష్‌రెడ్డి బసంతపూర్ అన్నారు. రహదారిపై నీరు నిలిచిపోవడంతో పాటు రోడ్డు పరిస్థితి సరిగా లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొందని తెలిపారు. రంజోల్ ప్రాంతం జహీరాబాద్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఒకటని పేర్కొన్నారు. కొత్త హౌసింగ్ వెంచర్లు, ఇళ్ల నిర్మాణాలు, వాణిజ్య కార్యకలాపాలు రోజురో జుకూ పెరుగుతున్నాయని చెప్పారు. ఈ ప్రాంతం ద్వారా మున్సిపాలిటీకి పన్నులు, ఇతర రూపాల్లో గణనీయమైన ఆదాయం వస్తున్నప్పటికీ, అందుకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి జరగడం లేదని ఆవేదన వ్యక్తం

చేశారు.రంజోల్ నుంచి మున్సిపాలిటీకి ఆదాయం వస్తున్నప్పుడు, అదే స్థాయిలో ఆ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించాలి అని రమేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలవకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. రంజోల్ ప్రాంతం నుంచి వచ్చే ఆదాయం, చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలపై ప్రజలకు పారదర్శకత ఉండాలని అన్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి రంజోల్ ప్రధాన రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రమేష్‌రెడ్డి బసంతపూర్ డిమాండ్ చేశారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్మకన్న లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

కొడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 19:

మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లి దండ్రులు ,ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు సరోజ మాట్లాడుతూ పిల్లలు పాఠశాలలో ఉన్నంత సమయం మా పర్యవేక్షణలో చదవడం కానీ, వ్రాయడం కానీ ఏదో ఒక పని చేస్తూనే ఉంటారు. కానీ ఇంటికి వెళ్లిన తర్వాత తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉంటారు కావున వారిని చదువుపై శ్రద్ధ చూపేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో

పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు జానీ, సింహాచలం, లింగమయ్య, జ్యోతి, శాంతా కుమారి, స్వామి, వెంకటేశ్వర్లు, సంయుద్దీన్ తల్లిదండ్రులు జవహర్, పాండరి, శేఖర్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

మహిళపై దాడి చేసిన కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలి

- చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: డాక్టర్ దిగ్గే బాబు

వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 19:

సంగారెడ్డి జిల్లా :– హాఫీజ్‌పేట్‌లో మహిళపై దాడికి పాల్పడినట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోలో కనిపిస్తున్న ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌ను వెంటనే సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శుక్రవారం రాత్రి హాఫీజ్‌పేట్‌లో ఓ మహిళపై ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. మహిళను కొట్టడంతో పాటు, ఆమెను జుట్టు పట్టుకుని రోడ్డుపై ఈడ్చుకెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన సిబ్బందిపై ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళనకరమని అన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత కానిస్టేబుల్‌పై కఠినమైన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల గౌరవం, భద్రతకు భంగం కలిగించే ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర నాయకులు డాక్టర్ డి.ఓంప్రకాష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ ఖైసర్ పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు ఘనంగా నిర్వహిస్తాం

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు: మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 19:

గణేష్ నిమజ్జన వేడుకలు విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.నగరపాలక సంస్థ పరిధిలో ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమం ఏర్పాట్లపై శనివారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పారిశుధ్య విభాగాల అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, షిఫ్టుల వారీగా అధికారులు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై సుదీర్ఘంగా చర్చించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే గణేష్ నిమజ్జన ఉత్సవాలు అత్యంత వైభవంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మానకొండూర్, కొత్తపల్లి, చింతకుంట, గోపాల్‌పూర్, దుర్షేడ్, బొమ్మకల్ తదితర నిమజ్జన పాయింట్ల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మేయర్ సూచించారు. నిమజ్జన మార్గాలతో పాటు ఘాట్ల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టి అవసరమైన సౌకర్యాలను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిమజ్జన పాయింట్ల వద్ద భారీ కేడ్లు, సీసీ కెమెరాలు, క్రేన్లు, ఎల్ఈడీ స్క్రీన్లు, విద్యుత్ లైటింగ్, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించి ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పర్యవేక్షించాలని ఆదేశించారు.అలాగే నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, భక్తులు గణేష్ మండపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. షిఫ్టుల వారీగా విధులు కేటాయించి, నిమజ్జనం పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మేయర్ ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిష నర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కమిషనర్ ఆయాజ్, డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహి యుద్దీన్, వేణుమాధవ్, అసిస్టెంట్ కమిషనర్ రాజమనోహర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో చురుకుగా కొనసాగుతున్న SIR నమోదు కార్యక్రమం

- ఓటర్లకు అవగాహన కల్పిస్తూ.. పత్రాల సేకరణ, ఆన్‌లైన్ నమోదు...
- ఓటర్ల వివరాల నమోదులో చురుకుగా బీఎల్ఓ చంద్రకళ...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ 37వ వార్డులో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (SIR) నమోదు కార్యక్రమం చురుకుగా కొనసాగుతోంది. బీఎల్ఓ చంద్రకళ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన పత్రాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.SIR ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న కొందరు ఓటర్లకు బీఎల్ఓ చంద్రకళ ప్రక్రియపై పూర్తి వివరాలను వివరిస్తున్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేస్తూ, అవసరమైన పత్రాల వివరాలను తెలియజేస్తున్నారు. ఓటర్లు ఇబ్బందులు పడకుండా శాంతినగర్ కాలనీలో ప్రత్యేకంగా హెల్ప్ కౌంటర్‌ను ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారు.బీఎల్ఓ చంద్రకళ తన భర్త, కుమారుడు, ఆర్పీలు మాధవి, శ్రీనివాస్, పవన్‌ల సహకారంతో ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతంగా కొనసాగిస్తున్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు హెల్ప్ కౌంటర్‌ను సంప్రదించి తమ వివరాలను పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన పత్రాలను సమర్పిస్తున్నారు.SIR నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పి స్తూ, ఓటర్లకు అందుబాటులో ఉంటూ చంద్రకళ చేస్తున్న సేవల ను శాంతినగర్ కాలనీ ప్రజలు అభినందిస్తున్నారు. ఇదే విధంగా జహీరాబాద్ ప్రాంతంలోని బీఎల్ఓలు కూడా చురుకుగా పని చేస్తే SIR ఓటరు నమోదు ప్రక్రియ మరింత వేగంగా పూర్త య్యే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా శోభారాణి

- అవార్డు అందజేసి ఘనంగా సన్మానం



జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని అనేగుంట ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం. శోభారాణి మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్నారు. జహీరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో మానయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎం విఠల్ చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా శోభారాణిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పాఠశాల ప్రగతికి ఆమె అందిస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు శోభారాణిని అభినందించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ లో పలు చోట్ల వర్షం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

హైదరాబాద్ లో పలు చోట్ల వర్షం పడింది. నగరంలోని ఎల్బీ నగర్, వనస్థలిపురం, తార్నాక, సికింద్రాబాద్, ఓల్డ్ సిటీలోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కొండాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి, టోలిచౌకి, షేక్ పేట్, ఓయూ కాలనీ, దిల్ సుఖ్ నగర్, చైతన్యపురి, కొత్తపేట, నల్లకుంట, విద్యానగర్ లో వాన జోరుగా కురిసింది. సరిగ్గా ఆఫీసులు, విద్యాసంస్థలు మూసి ఇంటికి వెళ్లే సమయంలోనే వర్షం

కురువడంతో ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షం నేపథ్యంలో జీహెచ్ఎంసీ, హైడ్రా సిబ్బంది అప్రమత్తమయ్యారు. నీరు నిలిచే ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టారు.

యూత్ కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

- యువతను పెద్ద ఎత్తున సంఘటితం చేయాలి....
- జాతీయ కోఆర్డినేటర్ అంజుం బేగం...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

యూత్ కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ అంజుం బేగం పిలుపునిచ్చారు. శనివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన ఆమెకు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ బలోపేతం, సంస్థాగత నిర్మాణం తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలతో అంజుం బేగం చర్చించారు. గ్రామస్థాయిలో యువతను సంఘటితం చేసి, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. యువ నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని అన్నారు.యూత్ కాంగ్రెస్‌ను మరింత క్రియాశీలంగా తీర్చిదిద్దేందుకు గ్రామాలు, మండలాలు, నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆమె సూచించారు. యువతను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేస్తూ సంస్థను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాదిగి సర్పంచ్ హర్షద్ జామా పటేల్, యూత్

కాంగ్రెస్ జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బబ్లు నరేష్, జిల్లా జనరల్ సెక్రటరీ రవీందర్ చౌహాన్, మాజీ జిల్లా జనరల్ సెక్రటరీ రాజు నాయక్, అసెంబ్లీ టౌన్ ప్రెసిడెంట్ ధర్మరాజు, అసెంబ్లీ సెక్రటరీ మోహన్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాలను సందర్శించిన ఉపసర్పంచ్ విజయ్ కుమార్

కేశవపట్నం వెలుతురు సెప్టెంబర్ 19:

కేశవపట్నం గ్రామంలో ప్రతిష్టించిన వివిధ గణేష్ మండపాలను గ్రామ ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్ సందర్శించి, వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, యువత, భక్తులతో ఆయన ముచ్చటించి గణేష్ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో కేశవపట్నం గ్రామం సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామ ప్రజల జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తూ, గ్రామంలో ఐక్యత, సోదరభావం

మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.గణేష్ మండపాల నిర్వాహకులు విజయ్ కుమార్‌ను సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి

- వైద్యాధికారులు సిబ్బంది సమయ పాలన పాటించాలి
- ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సత్వరమే పూర్తి చేయాలి
- నాని కమ్యూనికేబుల్ డిసీస్ సర్వే, స్క్రీనింగ్, ఫాలో అప్ ప్రతిరోజు చేయాలి
- దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు అవసరమైన అన్ని రకాల మందులు అందించాలి.
- సీజనల్గా వచ్చే వ్యాధులు వ్యాపించకుండా నియంత్రించాలి.
- ప్రతి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నవి
- డా.పుట్ల శ్రీనివాస్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి హైదరాబాద్ .

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

శనివారం రోజున గోల్కొండ క్లస్టర్ పరిధిలోని ఫిలిం నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా DM&HO గారు హాజరు రిజిస్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత,

లాబొరేటరీ కేంద్రాన్ని, వివిధ రికార్డులు మరియు పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. అనంతరం గర్భిణీల స్త్రీల సంరక్షణ, శిశు టీకాలు, అంటువ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధులు నియంత్రణ, జూలై నెల డెంగ్యూ మాసమైనందు వలన మలేరియా, డెంగీ, చికున్‌గునియా నివారణకు ఇంటింటి ఆరోగ్య సర్వేలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని, అలాగే ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించి, ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డా.సాయిబాబా, ప్రోగ్రామ్ ఆఫీసర్ ,డా. మురలీధర్ గోల్కొండ క్లస్టరు సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్,వైద్యాధికారులు,మరియు సిబ్బంది హాజరైనారు.

లండన్‌లో 'టాక్ చేనేత బతుకమ్మ–దసరా 2026' పోస్టర్ ఆవిష్కరణ

- చేనేతకు ప్రోత్సాహంతో బతుకమ్మ వేడుకలు: ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 19:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను చేనేత కార్మికులకు అండగా నిలిచే సామాజిక బాధ్యతతో అనుసంధానిస్తూ లండన్‌లో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్‌డమ్ (టాక్) నిర్వహించనున్న 'టాక్ చేనేత బతుకమ్మ–దసరా 2026' వేడుకల పోస్టర్‌ను ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ పండుగలు, కళలు, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయడంలో ప్రవాస తెలంగాణ సమాజం చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. చేనేత కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, తరతరాలుగా వస్తున్న కళా నైపుణ్యానికి, శ్రమకు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. చేనేతకు బతుకమ్మను అనుసంధానం చేస్తూ టాక్ నిర్వహిస్తున్న కార్యక్రమం ద్వారా చేనేత కళాకారులకు ప్రోత్సాహం లభించడంతో పాటు తెలంగాణ చేనేత ప్రత్యేకత అంతర్జాతీయ వేదికపై మరింతగా పరిచయం అవుతుందని తెలిపారు.తెలంగాణ ఉద్యమ కాలం నుంచి లండన్ వేదికగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడంలో టాక్ వ్యవస్థాపకుడు, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, ఆయన బృందం చేస్తున్న కృషిని దేశపతి శ్రీనివాస్ అభినందించారు. టాక్ చేపడుతున్న సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు

మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమా మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ మహిళల ఐక్యత, ఆత్మగౌరవం, ప్రకృతితో ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. బతుకమ్మతో పాటు తెలంగాణ చేనేతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా చేనేత కళాకారుల శ్రమ, నైపుణ్యానికి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.తెలంగాణ అధికార భాషా సంఘం మాజీ చైర్‌పర్సన్ మంత్రి శ్రీదేవి మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు మహిళలు బతుకమ్మను పేర్చి, పాటలు పాడుతూ సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకత అన్నారు. విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు సైతం బతుకమ్మను ఘనంగా నిర్వహిస్తూ భావితరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయడం అభినందనీయమని తెలిపారు.ప్రముఖ రచయిత, గాయకుడు మానుకోట ప్రసాద్‌తో పాటు పాల్గొన్న మహిళా నాయకులు మాట్లాడుతూ లండన్ వంటి అంతర్జాతీయ నగరంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ద్వారా

తెలంగాణ సంస్కృతి, మహిళల సంప్రదాయాలు, పండుగల విశిష్టతను ఇతర సమాజాలకు పరిచయం చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. చేనేత కార్మికులకు సామాజికంగా అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.టాక్ వ్యవస్థాపకుడు, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, తుల ఉమా, మంత్రి శ్రీదేవి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక నాయకులు, లండన్ ఎన్నారైలకు కృతజ్ఞతలు తెలిపారు.టాక్ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల మాట్లాడుతూ 2026 అక్టోబర్ 17న శనివారం మధ్యాహ్నం 1 గంట నుంచి లండన్‌లోని హౌన్స్లో, లాంప్టన్ స్కూల్ (TW3 4EP)లో 'టాక్ చేనేత బతుకమ్మ–దసరా 2026' వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యూకే నలుమూలల నుంచి ప్రవాస తెలంగాణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుశీల రెడ్డి ముక్తవరం, జిహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్ హేమ సామల, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజ్‌కుమార్ శానబోయిన, శ్రీనివాస్ వల్లాల, రజిత రెడ్డి, అర్పిత, ఖుషి సమ్ము, మల్లేష్ పప్పుల, నరేష్ గౌడ్, రాజేష్ శామకూరతో పాటు టాక్ ప్రతినిధులు పృథ్వీ రావుల, మధు యాదవ్ పాల్గొన్నారు.

పురాణాల కట్టుకథలను ప్రశ్నించిన 'శ్రీ శూద్రగంగ'

- "గంగ నీరు శూద్రులదే.. మట్టి మనుషులదే.. బహుజనులదే" —— సుద్దాల అశోక్ తేజ

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 19:

గంగను దేవలోకం నుంచి భూలోకానికి తీసుకొచ్చిన భగీరథుడి కథను మాత్రమే చెప్పడం కాదు.. గంగ ఎవరిది? ఆ నీరు ఎవరిది? ఆ మట్టి ఎవరిది? అనే ప్రశ్నలను సమాజం ముందుంచిన కావ్యమే 'శ్రీ శూద్రగంగ' అని ప్రముఖ కవి సుద్దాల అశోక్ తేజ అన్నారు.సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమురయ్య హాల్‌లో శుక్రవారం నిర్వహించిన 'శ్రీ శూద్రగంగ' కావ్య గానం – బహుళ జనాత్మక చర్చా వేదిక లో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమానికి TPSK అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో అశోక్ తేజ మాట్లాడుతూ ..పురాణాలు, ధర్మశాస్త్రాలు గంగ చుట్టూ అల్లిన కథనాలను ప్రశ్నిస్తూ, వాటి వెనుక ఉన్న ఆధిపత్య భావజాలాన్ని ఎదుర్కొనే ఉద్దేశంతోనే 'శ్రీ శూద్రగంగ' కావ్యాన్ని రాశానని అశోక్ తేజ తెలిపారు. గంగను కేవలం ఒక నదిగా కాకుండా నీటిగా, మట్టిగా, చెమటగా, శ్రమగా, బహుజనుల జీవన ప్రవాహంగా చూడాల్సిన అవసరాన్ని ఈ కావ్యం చెబుతుందని వివరించారు.సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్ వినయకుమార్ గారు మాట్లాడుతూ బదుగు గంగ అయినా ఎందుకు భగీరథి అయింది?"అనే ప్రశ్న ను సంప్రదాయ కథనాలపై తనదైన ప్రశ్నను సంధించారు. గంగ అంటే ఆకాశం నుంచి దిగివచ్చిన నీరు మాత్రమే కాదు.. నేలపై బతికే మనిషి చెమట కూడా గంగే. రైతు కన్నీరు గంగే. మట్టిని పండించే శ్రమ గంగే. ఈ దృక్పథంతోనే కావ్యంలో గంగను బహుజనుల జీవన ప్రపంచం వైపు మళ్లించినట్లు రచన విశ్లేషణలో వెల్లడైంది.ప్రముఖ రచయిత నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ చాలా గొప్ప రచన శ్రీ శూద్ర గంగ అని అన్నారు .పురాణ కథనాలను అంధంగా అనుసరించకుండా వాటిని ప్రశ్నిస్తూ, గంగను శ్రమజీవుల ఆత్మగౌరవానికి ప్రతీకగా మలచడం 'శ్రీ శూద్రగంగ' ప్రత్యేకతగా

నిలుస్తుందని పేర్కొన్నారు. ఐతగాని విజయ్ పరిశోధన వ్యాసం గంగకు డప్పు, నాట్యం, పాట, శ్రమ, చెమట అంటే ఇష్టమని చెబుతూ, ఆమె ప్రయాణాన్ని శూద్రుల–బహుజనుల ప్రపంచం వైపు మళ్లించడం ద్వారా కవి ప్రత్యామ్నాయ సామాజిక దృక్పథాన్ని ప్రతిపాదించారు.

- గంగ ఎవరిది?
- నీరు ఎవరిది?
- మట్టి ఎవరిది?
- శ్రమ ఎవరిది?

అనే ప్రశ్నలతో 'శ్రీ శూద్రగంగ' కేవలం కావ్యంగా కాకుండా సామాజిక ప్రశ్నగా, ఆత్మగౌరవ స్వరంగా ముందుకొస్తుందని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. భిన్నతలో ఏకత, సామాజిక సమానత్వం, శ్రమజీవుల గౌరవం వంటి అంశాలను ఈ కావ్యం ముందుకు తెస్తుందని విశ్లేషణలోనూ పేర్కొన్నారు.'శ్రీ శూద్ర గంగ' —— గంగ కథను చెప్పే కావ్యం కాదు..గంగ ఎవరిది అని సమాజాన్ని నిలదీసే కావ్యం అని జి.రాములు అన్నారు విజ్ఞానదర్శిని రమేష్, సినిగేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ , కవయిత్రి రూప రుక్మిణీ ప్రముఖ రచయిత మిత్ర , కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యం వి రమణ ,బాలోత్సవం సోమయ్య, బుచ్చిరెడ్డి యంసిపిఐ వనం సుధాకర్ కవయిత్రి సుశీల విద్యావేత్త సరస్వతి విశ్లేషకులు పాల్గొన్నారు.

దుర్గంధం వెదజల్లుతున్న ప్రాంతాన్ని పరిశీలించి శుభ్రం చేయించిన ఉపసర్పంచ్ విజయ్ కుమార్

కేశవపట్నం వెలుతురు సెప్టెంబర్ 19:

కేశవపట్నం మెయిన్ రోడ్డులోని పెట్రోల్ పంప్ ఎదురుగా, టేల డబ్బాల వెనుక వైపు నుంచి గత కొంతకాలంగా దుర్గంధం వస్తుండటంతో విషయం తెలుసుకున్న గ్రామ ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్ వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.పరిసరాలను పరిశుభ్రం చేసేందుకు వెంటనే సఫాయి సిబ్బందిని రంగంలోకి దించి శుభ్రపరిచే చర్యలు చేపట్టగా, అక్కడ అతి బరువైన వరాహం (పంది) మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఉపసర్పంచ్ వెంటనే జేసీబీని రప్పించి, అక్కడే గుంత తవ్వించి మృతి చెందిన వరాహాన్ని పూడ్చిపెట్టించారు. అనంతరం పరిసర ప్రాంతాల ను పూర్తిగా

శుభ్రపరిచి, దుర్గంధం రాకుండా పారిశుధ్య చర్యలు చేపట్టారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా తక్షణ

చర్యలు తీసుకున్న ఉపసర్పంచ్ విజయ్ కుమార్‌ను స్థానికులు అభినందించారు.ప్రజారోగ్యం, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తూ సమస్యలు గుర్తించిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఉపసర్పంచ్ విజయ్ కుమార్ తెలిపారు.

పిఎసిఎస్ చైర్మన్ గా ఈడుదుల మస్తాన్ బాబు

చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 19:

చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇన్చార్జి కమిటీ చైర్మన్ గా ఈడుదుల మస్తాన్ బాబు యాదవ్ పదవీ ప్రమాణం శనివారం చేశారు. ఆయనతో జిల్లా సహకార అధికారి కే నాగార్జున ప్రమాణ స్వీకారం చేయించారు. పర్సన్ ఇంచార్జి కమిటీ సభ్యులుగా పర్ని శివారెడ్డి, బొబ్బిళ్ళ రాజేందర్, సొరకంటి లక్ష్మమ్మ, నల్ల నరేందర్ రెడ్డి, జక్కడి పెంటారెడ్డి, రావుల స్వామి, ఎర్ర పెంటయ్య, పానుగోతు లచ్చిరాం, గుర్రం మనోహర్ రెడ్డి, మల్కాపురం సుగుణమ్మ, మేకల దేవేందర్ రెడ్డి, బత్తుల శ్రీహరి నియమితులయ్యారు. చైర్మన్ తో పాటుగా కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్ ను, కమిటీ సభ్యులను శాలువలతో సన్మానించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్లు ఇంద్రసేనారెడ్డి, వినయ్, పురపాలక కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు నూతన పర్సన్ ఇంచార్జి కమిటీని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ర్యాంకులతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థులందరికీ ఫీజు రీయంబర్స్మెంట్ ఇవ్వాలి

- 10 వేల లోపు ర్యాంకు నిబంధనను ఎత్తివేయాలి
- మినిస్టర్ క్వార్టర్స్ లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్ గారిని కలిసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలన్నింటిని విడుదల చేయాలని శనివారం రోజున మినిస్టర్ క్వార్టర్స్ లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఉన్న ప్రభాకర్ గారిని కలిసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ర్యాంకులతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క బీసీ విద్యార్థికి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో మినిస్టర్ క్వార్టర్స్‌లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కలిసి బీసీ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలను వివరించి వినతిపత్రం అందించారు.ప్రస్తుతం బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో అమలు చేస్తున్న 10 వేల లోపు ర్యాంకు నిబంధనను తక్షణమే ఎత్తివేయాలని జాజుల లింగంగౌడ్ కోరారు.ర్యాంకు ఆధారంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు పరిమితులు విధించడం వల్ల వేలాది మంది బీసీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అనేక కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న పరిస్థితి ఉందన్నారు.ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పాత ఫీజు బకాయిలను పూర్తిగా విడుదల చేయడంతో పాటు,ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కూడా సకాలంలో చెల్లించాలని కోరారు. బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యలో సమాన అవకాశాలు కల్పించాలంటే ర్యాంకులతో సంబంధం లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలని,10 వేల ర్యాంకు పరిమితిని పూర్తిగా తొలగించాలని లింగం గౌడ్ స్పష్టం చేశారు.విద్యార్థుల సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సానుకూలంగా పరిశీలించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ నాయకులు కోరారు. మంత్రిని కలిసిన వారిలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జు కృష్ణ,పర్ష హనుమాన్లు, బండి గారి రాజు ఉన్నారు



ఆర్టీసీలో ఎన్నికల నగారా..

9న గుర్తింపు సంఘం ఎన్నికలు!

హైదరాబాద్, సెప్టెంబర్ 18 వెలుతురు

తెలంగాణ ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల నగారా మోగింది. ఆర్టీసీ లో మెజారిటీ కార్మిక సంఘాన్ని తేల్చేందు కు ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తూ తెలంగాణ లేబర్ జాయింట్ కమిషనర్ శుక్రవా రం షెడ్యూల్ ప్రకటించారు. అక్టోబర్ 9న రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహిస్తామని అధికారులు వెల్లడించారు.22న డిపో మేనేజర్ల ద్వారా ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లాల డిప్యూటీ రిటర్నింగ్ అధికారులకు సమర్పించడం, సంఘాల నుంచి అభ్యంతరాలు కోరడం, 24న డిప్యూటీ రిటర్నింగ్ అధికారుల వద్ద అభ్యంతరాల దాఖ లు, 25న అభ్యంతరాల పరిష్కారం, తుది ఓటర్ల జాబితా ఖరారు, 26న పోటీ చేసే సంఘాలకు తుది ఓటర్ల జాబితా అందజేత, గుర్తుల కేటాయింపు, 29న సంఘాలు డి ప్యూటీ రిటర్నింగ్ అధికారుల నుంచి డమ్మీ బ్యాలెట్ పత్రాలను సేకరించడం, అక్టోబర్ 9న ఉదయం 5 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ఉంటాయి. అక్టోబర్ 14, 15 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు జరుగుతాయి. అక్టోబర్ 17న ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తారు.

యువతకు విమానయాన రంగంలో నాణ్యమైన సాంకేతిక, ప్రాక్టికల్ శిక్షణ

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 19:
రాష్ట్రంలోని యువతకు విమానయాన రంగంలో నాణ్యమైన సాంకేతిక, ప్రాక్టికల్ శిక్షణ అందించేందుకు ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ పాత ఎయిర్ పోర్ట్ లోని తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ (TGSAA)తో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అవగాహన ఒప్పందం (MoU) కుదుర్చుకుంది.డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు. డా.కె.కేశవరావు సమక్షంలో శుక్రవారం కీలక ఒప్పందం జరిగింది. కాలేజియేట్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీమతి శ్రీదేవసేన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

AME శిక్షణకు పరిశ్రమ ఆధారిత అనుభవం:

ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్ రామంతాపూర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ (JNGP)లో నిర్వహించే మూడేళ్ల Aircraft Maintenance Engineering (AME) Training Diploma Programmeకు మరింత ప్రాక్టికల్, పరిశ్రమ ఆధారిత శిక్షణ అందుబాటులోకి రానుంది. విద్యార్థులకు సైద్ధాంతిక విద్యతో పాటు ల్యాబొరేటరీ ప్రాక్టికల్స్, విమానాల పరిచయం, ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్‌పై శిక్షణ, చివరి ఏడాదిలో పరిశ్రమ ఆధారిత ప్రాక్టికల్ వర్క్ ఎక్స్ పీరియన్స్ కల్పించనున్నారు.

2,100 గంటల ప్రాక్టికల్ శిక్షణ:

మొదటి రెండు సంవత్సరాల్లో JNGP/TGSAA ఆధ్వర్యంలో థియరీ, ల్యాబొరేటరీ ప్రాక్టికల్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యామిలియరైజేషన్, సిస్టమ్స్ ట్రైనింగ్ అందిస్తారు. చివరి ఏడాదిలో TGSAAలో ఒక సంవత్సరం పాటు 2,100 గంటల ప్రాక్టికల్ వర్క్ ఎక్స్ పీరియన్స్/ఇండస్ట్రియల్ ట్రైనింగ్ అందించడం ఈ MoUలోని ప్రధాన ప్రత్యేకత.

విమానయాన పరిశ్రమతో ప్రత్యక్ష అనుసంధానం:

TGSAA అనుభవజ్ఞులైన శిక్షకులను అందించడంతో పాటు, ప్రాక్టికల్ ల్యాబొరేటరీ సౌకర్యాలు, ప్రత్యేక విమానాల యాక్సెస్, విమాన నిర్వహణపై ప్రాక్టికల్ ఎక్స్ పోజర్, మెయింటెనెన్స్ ఏరియాలో పని అనుభవాన్ని అందించనుంది. దీంతో విద్యార్థులకు ఎయిర్‌లైన్స్, ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేటర్లు, MROలు, ఏరోనాటికల్ తయారీ, ఏరోస్పేస్ రంగాలపై ప్రత్యక్ష అవగాహన, పరిశ్రమ అనుభవం పొందే అవకాశం ఏర్పడుతుంది.

ఏవియేషన్ సేఫ్టీకి ప్రాధాన్యత:

విమానయాన రంగంలో భద్రతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థులకు తప్పనిసరి Safety & Security Briefings నిర్వహించడంతో పాటు AAI, BCAS సంబంధిత నిబంధనలను పాటించేలా శిక్షణ అందించనున్నారు.

నైపుణ్యంతో కూడిన యువతకు బలమైన పునాది:
ఈ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ సాంకేతిక విద్యా వ్యవస్థను విమానయాన పరిశ్రమ అవసరాలతో అనుసంధానం చేయడం సాధ్యమవుతుంది. విద్యార్థులు తరగతి గది పరిజ్ఞానంతో పాటు వాస్తవ విమాన నిర్వహణ వాతావరణంలో ప్రాక్టికల్ అనుభవాన్ని పొందే అవకాశం ఉంటుంది. నిర్దేశిత శిక్షణ గంటలను పూర్తి చేసి, 90 శాతం హాజరు, అవసరమైన పనితీరు ప్రమాణాలను పూర్తి చేసిన విద్యార్థులకు Practical Training Certificate జారీ చేయనున్నారు.

ఐదేళ్ల పాటు అమల్లో MoU:

ఈ అవగాహన ఒప్పందం సంతకం చేసిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. పరస్పర అంగీకారంతో ఒప్పందాన్ని పునరుద్ధరించుకునే అవకాశం ఉంది. తెలంగాణ యువతకు విమానయాన రంగంలో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, ప్రాక్టికల్ శిక్షణ, పరిశ్రమ అనుభవాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఈ భాగస్వామ్యం రాష్ట్రంలో సాంకేతిక విద్య–పరిశ్రమ అనుసంధానానికి ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలవనుంది..

దశాబ్ద కాలం తర్వాత ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషించాయని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ కోసం పోరాడిన అదే కార్మిక సంఘాల హక్కులను గత ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడిందని అన్నారు.కార్మిక సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా గుర్తింపు కల్పించే ఎన్నికలు జరగకుండా గత ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని మంత్రి ఆరోపించారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం కార్మిక సంఘాల గుర్తింపు ప్రక్రియను కొనసాగించకుండా కార్మికుల గొంతునొక్కే ప్రయత్నం జరిగిందన్నారు.

ప్రజాపాలనలో ఆర్టీసీకి పునర్జీవం

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీకి సంబంధించిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని మంత్రి తెలిపారు. కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి హక్కులను కూడా పునరుద్ధరిస్తున్నామని చెప్పారు.తాజాగా కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అక్టోబర్ 9న ఆర్టీసీ కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. కార్మిక సోదరులందరూ స్వచ్ఛందంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఆర్టీసీ కార్మిక లోకం హర్షం వ్యక్తం చేస్తోందన్నారు.

విలీనం ప్రక్రియలో కార్మిక సంఘాల భాగస్వామ్యం

గుర్తింపు సంఘాల ఎన్నికల అనంతరం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై తదుపరి ప్రక్రియను ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.ఎన్నికల్లో గెలిచిన గుర్తింపు సంఘం ప్రతినిధులను అధికారుల కమిటీలో భాగస్వాములను చేసి, ఇతర రాష్ట్రాల్లో విలీనం అనంతరం ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా తెలంగాణలో సమగ్రంగా, కార్మికుల ప్రయోజనాలను కాపాడే విధంగా విలీనం ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.యూనియన్ గుర్తింపు ఎన్నికలు, విలీనం అంశాలపై కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చించి ముందుకు సాగాలనే దిశగా ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందని అధికారికంగా కూడా వెల్లడైంది.కార్మిక సంక్షేమానికి ప్రజాపాలన ప్రభుత్వం తీసుకున్న చర్యలుప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి తెలిపారు.

- **ఆర్టీసీ కార్మికులకు డీఏలు చెల్లించి, పెండింగ్ డీఏలు లేకుండా చర్యలు**
- **2017కు సంబంధించిన 21 శాతం, 2021కు సంబంధించిన 11 శాతం ఫిట్‌మెంట్ అందజేత**
- **CCS, PF బకాయిల విడుదలతో పాటు నెలవారీ చెల్లింపుల ప్రక్రియ కొనసాగింపు**
- **1,432 కారుణ్య నియామకాలు పూర్తి**
- **గత ప్రభుత్వం సర్వీసు నుంచి తొలగించిన 250 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడం**
- **పని భారం తగ్గించేందుకు 4,000 ఉద్యోగాల నియామకాలకు అనుమతి**
- **డ్రైవర్, శ్రామిక్ పోస్టుల నియామక ప్రక్రియ పూర్తి**
- **ఆర్టీసీకి 2,932 కొత్త బస్సుల కొనుగోలు**
- **600 బస్సులకు మహిళలను యజమానులుగా చేసే కార్యక్రమం**
- **మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఆర్టీసీని బలోపేతం చేయడం**

ఆర్టీసీ సంస్థను బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి అన్నారు. “ఆర్టీసీ కార్మికులు కేవలం ఉద్యోగులు కాదు.. ప్రజా రవాణా వ్యవస్థకు వెన్నెముక. వారి హక్కులను కాపాడటం, సంక్షేమాన్ని పరిరక్షించడం ప్రజాపాలన ప్రభుత్వ బాధ్యత. కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలతో ప్రజాస్వామ్య హక్కులను తిరిగి పునరుద్ధరిస్తున్నాం. భవిష్యత్‌లో కూడా కార్మికుల భాగస్వామ్యంతో ఆర్టీసీని మరింత బలోపేతం చేస్తాం” అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

వ్యవసాయ పొలాల్లో అక్రమంగా గంజాయి సాగు.. ఇద్దరిపై కేసు నమోదు

ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

జిల్లా వ్యాప్తంగా గంజాయినిర్మూలనకు జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్వెల్లడించారు . ఆదిలాబాద్ రూరల్ మండలం పొట్టం లొద్ది గ్రామంలో రూ 38.50 లక్షల విలువ చేసే 385 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని ఇద్దరిపై రెండు కేసులు నమోదు చేసినట్లు మీడియ సమావేశంలో వెల్లడించారు.పొటంలొద్ది గ్రామానికి చెందిన మెస్రం గంగారాం పటేల్ వ్యవసాయ పొలంలో తనిఖీలు నిర్వహించగా 315 గంజాయి మొక్కలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారని వివరించారు. మరో వ్యవసాయ పొలంలో మెస్రం నాగు గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించి తనిఖీలు చేపట్టగా 70 గంజాయి మొక్కలు లభించాయన్నారు.

రెండు ఘటనల్లోనూ నిందితులు సంఘటనా స్థలంలో లభించకపోవడంతో పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ (NDPS) చట్టం కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా, ఎస్సై వి. విష్ణువర్ధన్ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారని వివరించారు.



Different People
One Humanity
A Better Tomorrow

HUMANITY ABOVE ALL

Jago • Jagao • Jaagte Raho

Let us create a peaceful Co existive Cooperative Living movement

Peace begins with respect.

Safe Neighbourhoods
Stronger Communities
Happier Citizens

Same Sky
Same Earth
Same Future

WHERE DOES HUMANITY BEGIN?

Religion, caste, politics and culture may give us identity, but humanity gives us the responsibility to respect one another.

Religious processions, caste-based gatherings and political programmes are part of a vibrant democracy and society. But when celebrations turn into excessive noise, DJs, crackers, road blockages, environmental damage, hatred or derogatory remarks against others, we must pause and reflect.

Our identity should never become an excuse to disturb another person's right to peaceful surroundings.

A THOUGHT WORTH REFLECTING UPON

"A good citizen need not necessarily be a good human being, but a **GOOD HUMAN BEING WILL DEFINITELY BE A GOOD CITIZEN.**"

— A thought shared by my mother

Let us not merely ask, "What are my rights?"
Let us also ask, "What responsibility do I have towards another human being?"

LET US REMEMBER

- A **senior citizen** needs peace.
- A baby needs sleep.
- A **patient** in a hospital needs silence.
- A community needs a clean and healthy environment.
- Every human being deserves dignity, safety and respect.

LET US REJECT

- Hatred and derogatory speech against any religion or community.
- Caste-based hostility and fan wars.
- Political or religious intolerance.
- Environmental destruction in the name of celebration.
- Coercive or deceptive attempts to change someone's faith.
- Using religion, caste or identity as a tool for division.

THE WAY FORWARD

- Let us create social norms that the next generation will be proud to inherit.
- Celebrate — but do not disturb.
- Practise your faith — but respect another's faith.
- Express your identity — but do not demean another's identity.
- Exercive your rights — but remember your responsibilities.
- Love your community — but embrace humanity.

Humanity • Dignity • Peace • Unity in Diversity

Be the Change You Wish to See in Society

IMPORTANT HELPLINE NUMBERS

TeleManas **14416** Mental Health Wellness Helpline	Nasha Mukt Abhiyaan **14446** Drugs Abuse Prevention	EAGLE Unit Telangana **1908** Anti Narcotics Bureau	Cyber Crime Prevention **1930**

Please share these helpline numbers in your RWA s and Offices

If you see something wrong, Speak up. It can save a life.

UFERWAS
UNITED FEDERATION OF RESIDENT WELFARE ASSOCIATIONS
Safer Neighbourhoods • Stronger Communities • Brighter Tomorrow

A public-awareness message
UFERWAS Team
Let us create a peaceful Co existive Cooperative Living movement

Ashwin Nallari Naidu
98491 94366
ashwinnallari@gmail.com

JAI SAMVIDHAAN

Different Faiths | Different Cultures | Different Identities | One Humanity | One India

A Kinder Society
A Stronger Nation

హాస్టళ్లలో నిర్లక్ష్యానికి తావులేదు..

- అవుట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలపై ఆరా..
- పారిశుద్ధ్య సిబ్బందికి సముచిత వేతనాలపై ప్రతిపాదనలు
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 19:

సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, నాణ్యమైన ఆహారం, మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, డైట్ అమలు పకడ్బందీగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాలు, ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ TGSWREIS, ఎస్టీ గురుకుల విద్యాలయాల సంస్థ TGTWREIS ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు, అలాగే దివ్యాంగుల సంక్షేమ శాఖ పరిధిలోని వసతి సదుపాయాలపై ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న భోజనం, డైట్ చార్జీల వినియోగం, నిత్యావసర సరుకుల సరఫరా, వాటి నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్, భవనాల నిర్వహణ, బెడ్డింగ్ తదితర మౌలిక వసతులపై మంత్రి సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ ..విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి సదుపాయం సక్రమంగా అందుతున్నదా లేదా అన్నది క్షేత్రస్థాయిలో నిర్ధారించుకునేలా పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మంత్రి సూచించారు. తనిఖీలు కేవలం రికార్డుల పరిశీలనకే పరిమితం కాకుండా, విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకునేలా ఉండాలని స్పష్టం చేశారు.

ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి

విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని మంత్రి స్పష్టం చేశారు. నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా? నాణ్యమైన బియ్యం, పప్పులు, కూరగాయలు, పాలు, గుడ్లు, పండ్లు తదితర పోషకాహార పదార్థాలు సక్రమంగా సరఫరా అవుతున్నాయా? వంటశాలల్లో పరిశుభ్రత పాటిస్తున్నారా? అనే అంశాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు.నిత్యావసర సరుకుల కొనుగోలు, సరఫరా, నిల్వ, వినియోగ ప్రక్రియలను పర్యవేక్షించాలని, నాణ్యతలో లోపాలు గుర్తించిన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనారోగ్యానికి గురయ్యే వారికి తక్షణ వైద్య సహాయం అందేలా సమీపంలోని ప్రభుత్వ వైద్య కేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.బాలికల వసతి గృహాల్లో పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని మంత్రి సూచించారు.

సమస్యల పరిష్కారానికి కలెక్టర్ల సహకారం

వసతి గృహాల నిర్వహణలో ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తినప్పుడు విద్యార్థులకు అవసరమైన సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో అందుబాటులో ఉన్న నిధులను నిబంధనల మేరకు విని యోగించుకోవాలని మంత్రి సూచించారు. తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వంటశాలలు, చిన్నపాటి మరమ్మతులు తదితర అత్యవసర సమస్యలను వెంటనే పరి ష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.విద్యా ర్థులకు అందాల్సిన యూనిఫాంలు, పుస్తకాలు, నోట్‌బుక్స్, బెడ్డింగ్, ఇతర అవసరమైన సామగ్రి సకాలంలో చేరేలా చూడాలని, సరఫరాలో జాప్యం లేకుండా ముందస్తు ప్రణా ళికతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

సిబ్బంది వేతనాలపై ఆరా

వసతి గృహాలు, గురుకులాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు? వారికి ప్రతి నెలా వేతనాలు సకాలంలో అందుతున్నాయా? వేతనాల చెల్లింపులో ఎక్కడైనా జాప్యం జరుగుతోందా? అనే వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసు కున్నారు. వేతనాల చెల్లింపులో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.పారిశుద్ధ్య సిబ్బందికి తక్కువ వేతనాలు అందుతున్నాయంటూ వస్తున్న ఫిర్యాదులపై కూడా మంత్రి ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతలో పారిశుద్ధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి సముచితమైన వేతనాలు అందించే అంశాన్ని పరిశీలించి, అవసరమైన ప్రతిపా దనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

భద్రతపై ప్రత్యేక పర్యవేక్షణ

వసతి గృహాల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు. భవనాల స్థితిగతులు, విద్యుత్ వైరింగ్, అగ్నిమాపక భద్రత, తాగునీటి వసతులు, మరుగుదొడ్లు, వంటశాలలు తదితర అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి స్పష్టమైన బాధ్యతను సంబంధిత అధికారులకు అప్పగించాలని సూచించారు.విద్యార్థుల విద్యా పురోగతిని కూడా నిరంతరం పర్యవేక్షించాలని, విద్యలో వెనుకబడుతున్న వారిని గుర్తించి ప్రత్యేక బోధన, కౌన్సెలింగ్, అవసరమైన విద్యా సహాయాన్ని అందించాలని మంత్రి పేర్కొన్నారు. విద్యతోపాటు క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసానికి కూడా తగిన

ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

దివ్యాంగుల సంక్షేమంపై సమీక్ష

అనంతరం దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఆ శాఖ పరిధిలోని వసతి సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న సేవలు, మౌలిక వసతులు, సిబ్బంది, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయక పరికరాలు, అనుకూల వసతులు, ఇతర సదుపాయాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సంక్షేమ సంస్థల్లోని ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు పూర్తిస్థాయిలో చేరేలా పర్యవేక్షణ, జవాబుదారీతనం, తక్షణ పరిష్కారం అనే విధానంతో అధికారులు పనిచేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యదర్శి శృతి ఓజా, ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ (ఎఫ్‌ఏసీ) శ్రీధర్, టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి సీతాలక్ష్మి , టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి (ఎఫ్‌ఏసీ) శ్రీమతి కంభంపాటి శారద, ఎస్సీ అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు, ఓఎస్డీ వై.జె. విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com